KR TV

# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :127 | సోమవారం 07 ఏప్రిల్ 2025 | ఎడిటర్ : సందేపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

# భద్రాచలంలో వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవం





2 లో

●ప్రభుత్వం తరపున అధికారికంగా అందజేసిన ముఖ్యమంత్రి ● టీటీడీ నుంచి పట్టువస్త్రాలు తెచ్చిన చైర్మన్ బీఆర్ నాయుడు ●రామయ్య కళ్యాణానికి సతీసమేతంగా వచ్చిన పలువురు ప్రముఖులు ● హాజరైన వారిలో ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రి పొంగులేటి, సీఎస్ శాంతికుమారి ● భద్రాచలంలో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం ●ఆలయ మర్యాదలతో స్వాగతించిన వేద పండితులు

# 'ఫస్టియర్ ఎకానమీ స్టూడెంట్‌ని అడగండి' ప్రధాని మోదీ వ్యాఖ్యలపై చిదంబరం



2 లో

తమిళనాడుకు కేంద్రం గతంలో కంటే నిధులు పెంచినప్పటికీ.. కొందరు నిరాశే వ్యక్తం చేస్తున్నారంటూ ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ ఆర్థికమంత్రి పి.చిదంబరం స్పందించారు.

# సంతకం అయిన తమిళంలో చేయండి

## స్టాలిన్‌కు మోదీ కౌంటర్



2 లో

కొంతమందికి కారణం లేకుండానే ఎప్పుడూ ఏడ్చే అలవాటు ఉంటుందంటూ తమిళనాడు సీఎం స్టాలిన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. తమిళనాడులోని రామేశ్వరంలో జరిగిన బహిరంగ సభ వేదికగా ఆయన ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సీఎం స్టాలిన్ చేసిన ఆరోపణలను ఆయన ఖండిస్తూ.. కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు భారీగా నిధులు కేటాయిస్తోందని, గతంతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ నిధులు ఇచ్చామని తెలిపారు.



# మా పోరాటం ఇంకా ముగియలేదు..

## కంచ గచ్చిబౌలి భూములపై కేటీఆర్ బహిరంగ లేఖ

భవిష్యత్ తరాల కోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు చేసిన అద్భుతమైన పోరాటంపై కాంగ్రెస్ ప్రభుత్వం అపవాదులు వేస్తూ, బెదిరింపులకు దిగుతున్న సందర్భంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విద్యార్థులకు, పర్యావరణ కార్యకర్తలకు, ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు 400 ఎకరాల కంచె గచ్చిబౌలి అడవిని కాపాడేందుకు నిస్వార్థంగా, ఉదాత్తమైన లక్ష్యాలతో చేపట్టిన ఆందోళన అద్భుతమని, పర్యావరణం కోసం విద్యార్థులు చేస్తున్న పోరాటానికి కలిసి వచ్చిన ప్రతి ఒక్కరికీ కేటీఆర్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వం విద్యార్థుల పోరాటాన్ని తక్కువ చేసి చూపాలన్న కుట్రతో అనేక అపవాదులు వేస్తున్నా, నిస్వార్థమైన విద్యార్థి-ప్రజా పోరాటాలు ఎప్పటికైనా విజయం సాధిస్తాయని తన లేఖలో పేర్కొన్నారు. వందల రకాల జంతుజాలం, వృక్షజాతులతో ఉన్న ప్రాంతాన్ని కాపాడేందుకు, భవిష్యత్ తరాలకు అందించేందుకు విద్యార్థులు చేసిన పోరాటానికి దేశంలోని వివిధ రంగాల ప్రముఖులు కలిసి రావడం దీనికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఒక రియల్ ఎస్టేట్ దళారి మాదిరి ఆర్థిక ప్రయోజనాల కోసం ఆలోచించకుండా, భవిష్యత్ ప్రయోజనాల కోసం కంచె గచ్చిబౌలి వేలాన్ని పూర్తిగా విరమించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు."

2 లో

# సామాన్యుడి ఇంట్లో సీఎం రేవంత్ రెడ్డి భోజనం..



2 లో

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేశారు. శ్రీ రామనవమి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాకలో ఆయన పర్యటించారు. ఈ మేరకు లబ్ధిదారుడు శ్రీనివాస్ కుటుంబ కష్టసుఖాల గురించి సీఎం రేవంత్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఇక ఉదయం భద్రాచలంలో నిర్వహించిన సీతా రాముల కల్యాణోత్సవానికి హాజరైన సీఎం స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన విషయం తెలిసిందే.

అక్కడి సన్న బియ్యం లబ్ధిదారుడు శ్రీనివాస్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో కలసి సీఎం రేవంత్ రెడ్డి సహపంక్తి భోజనం చేశారు. అలాగే సీఎం వెంట వెళ్లిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు కూడా అక్కడే సీఎంతో కలిసి భోజనం చేశారు.

# హైదరాబాద్‌లో కూర్చొని మాట్లాడటం కాదు..

## అది చేసిన కేసీఆర్ పుణ్యం - హరీష్ రావు

కాళేశ్వరం ప్రాజెక్టు అనేది ఉత్తర తెలంగాణకు వర ప్రదాయిని.. హైదరాబాద్‌లో కూర్చొని కాళేశ్వరం కూలిందని చెప్పడం కాదు అంటూ ఘాటు విమర్శలు చేశారు మాజీ మంత్రి హరీష్ రావు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును చిన్నచూపు చూస్తున్నది.



2 లో

## పాలనపై పట్టులేని రేవంత్

# రబ్బర్ స్టాంప్ సీఎం

## బండి సంజయ్

తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి రబ్బర్ స్టాంప్ లా మారారని కేంద్ర మంత్రి బండి సంజయ్ సెటైర్ వేశారు. ముఖ్యమంత్రికి పాలన మీద పట్టులేకుండా పోయిందని.. రాష్ట్ర మంత్రులను ఏఐసీసీ నిర్ణయించడం ఏంటి? అని ప్రశ్నించారు.



2 లో

# బండి సంజయ్‌కు టీపీసీసీ స్ట్రాంగ్ కౌంటర్


కేంద్ర మంత్రి, ఎంపీ బండి సంజయ్ కు టీపీసీసీ స్ట్రాంగ్ కౌంటరిచ్చింది. నోటికొచ్చింది మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని, బండి సంజయ్ ఖబర్దార్ అంటూ హెచ్చరించారు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈ మేరకు మహేష్ కుమార్ గౌడ్ పత్రికా ప్రకటన విడుదల చేశారు.' దమ్ముంటే బీసీల 42 శాతం రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్లో చేర్చేలా చట్టబద్ధత కోసం ప్రధానిని ఒప్పించే దమ్ముందా? ఢిల్లీ పెద్దలకు భయపడే తెలంగాణ బిజెపి నేతలు బీసీల ధర్నాకు మొహం చాటేశారు.



2 లో

## నేటిమాట

"శిక్షణే మన జీవితంలో మార్పును తీసుకువచ్చే శక్తి."



- బాబా సాహెబ్ అంబేద్కర్

# కృష్ణా ,గోదావరి జలాల్లో మన వాటా మనకు దక్కాల్సిందే : ఉత్తమ్

కృష్ణా, గోదావరి జలాల్లో న్యాయపరమైన వాటా కోసం కొట్లాడాలన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. జలసౌధలో ఇరిగేషన్ అధికారులు, సీనియర్ అడ్వొకేట్, ఇరిగేషన్ ఆఫీసర్స్, లీగల్ కన్సల్టెంట్ తో ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక భేటి నిర్వహించారు.




2 లో

కృష్ణా ట్రిబ్యునల్ లో ప్రభుత్వం తరపున జస్టిస్ వైద్యనాథ్ వాదనలు వినిపించనున్న సంగతి తెలిసిందే. కృష్ణా ట్రిబ్యునల్ ముందు సమర్పించిన వాదనలపై మంత్రికి వివరించారు.

# దేశంలో గ్రోత్ రేట్ రాష్ట్రాల్లో టాప్ లిస్టులోకి దుసుకొచ్చిన ఏపీ

**-ఏడాది కాలంలో 2.02 శాతం పెరిగి 8.21 శాతంగా నమోదు..**

**-ఆంధ్రప్రదేశ్ ఈజ్ రైజింగ్ అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్**



2 లో

దేశంలో గ్రోత్ రేట్ రాష్ట్రాల్లో టాప్ లిస్ట్ లోకి ఆంధ్రప్రదేశ్ వచ్చింది.. 2024-25 సంవత్సరానికి గ్రోత్ రేట్ లో రెండవ స్థానంలోకి ఏపీ.. కాన్ స్టెంట్ ప్రైసెస్ లో 8.21 శాతం గ్రోత్ రేట్ తో దేశంలో రెండో స్థానంలో ఏపీ.. 9.69 శాతం గ్రోత్ రేట్ తో దేశంలో మొదటి స్థానంలో తమిళనాడు.. ఆంధ్రప్రదేశ్ గ్రోత్ రేట్ ను నిర్ధారిస్తూ సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ నివేదిక విడుదల చేసింది.

KR TV మన క్రాంతి
ఇది వాస్తవ పత్రిక...
సోమవారం 07 ఏప్రిల్ 2025

## భద్రాచలంలో వైభవంగా శ్రీసీతారాముల కల్యాణోత్సవం

భద్రాచలంలో అభిజిత్ సుముహూర్తమున శ్రీ సీతారాముల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ క్రమంలోనే రాములోరి కల్యాణోత్సవానికి సీఎం రేవంత్‌రెడ్డి ఆయన సతీమణి గీత తో కలిసి హాజరయ్యారు. అనంతరం స్వామి వారికి తెలంగాణ ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను వేద పండితులకు అందజేశారు. అంతకు ముందు ఆలయానికి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి దంపతులకు ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చరణతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారిని దర్శించుకుని వద్ద ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ మేరకు సీఎం దంపతులకు తీర్థ ప్రసాదాలు ఇచ్చి వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు.

దర్శనం తర్వాత మిథిలా స్టేడియం ప్రాంగణం చేరుకున్నారు. కళ్యాణ ద్వారం వద్ద పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు,కొండ సురేఖ ఎమ్మెల్యేలు తెల్లం, కోరం,పాయం తదితరులు స్వాగతం పలికారు. దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ అయ్యర్, జిల్లా కలెక్టర్ జితేష్,ఎస్పీ రోహిత్ రాజ్ వారితో ఉన్నారు.

ఇక తిరుమల తిరుపతి దేవస్థానం తరుఫున చైర్మన్ బీఆర్ నాయుడు భద్రాద్రి రాముడికి పట్టు వస్త్రాలను సమర్పించారు.

అలాగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సరేఖ, సీఎస్ శాంతికుమారి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యార్ పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు

ఈ కళ్యాణోత్సవానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,ఆయన సతీమణి, కుమారునితో హాజరయ్యారు, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దంపతులు, సీఎస్ శాంతికుమారి దంపతులు, దొంతు మాధవరెడ్డి ఎమ్మెల్యే సైతం కళ్యాణానికి విచ్చేసిన వారిలో ఉన్నారు.

## కొందరు ఎప్పుడూ ఏడుస్తూనే ఉంటారు.. స్టాలిన్‌కు మోదీ కౌంటర్

కొంతమందికి కారణం లేకుండానే ఎప్పుడూ ఏడ్చే అలవాటు ఉంటుందంటూ తమిళనాడు సీఎం స్టాలిన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. తమిళనాడులోని రామేశ్వరంలో జరిగిన బహిరంగ సభ వేదికగా ఆయన ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సీఎం స్టాలిన్ చేసిన ఆరోపణలను ఆయన ఖండిస్తూ.. కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు భారీగా నిధులు కేటాయిస్తోందని, గతంతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ నిధులు ఇచ్చామని తెలిపారు.

త్రిభాషా విధానంపై స్టాలిన్ వ్యాఖ్యలకు మోదీ కౌంటర్ ఇస్తూ.. తమిళ నాయకులు నాకు లేఖలు రాస్తుంటారు. ఒక్కరు కూడా మ్యాతభాష తమిళంలో సంతకం చేయరు. తమిళ భాషను గౌరవించండి.. తమిళంలో సంతకం చేయండి. చాలా రాష్ట్రాల్లో మ్యాతభాషలో వైద్య విద్యా బోధన జరుగుతోంది. తమిళనాడులోనూ తమిళంలో వైద్య విద్యను అందించాలి. గత దశాబ్దంలో తమిళనాడు అభివృద్ధికి కేంద్రం భారీగా నిధులు కేటాయించాం. రైల్వే ప్రాజెక్టులకు నిధులు గణనీయంగా పెంచాం" అని మోదీ చెప్పారు.

తమిళనాడు అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది. 2014 నుంచి అధికంగా తమిళనాడుకు ఇచ్చాం. 2014కు ముందు రైల్వే ప్రాజెక్టుకు ఏటా రూ.900 కోట్లు మాత్రమే వచ్చేవని, ఈ ఏడాది తమిళనాడు రైల్వే బడ్జెట్ రూ.6,000 కోట్లకు పైగా ఉందన్నారు. అభివృద్ధి చెందిన భారత్‌లో తమిళనాడు పాత్ర చాలా గొప్పదన్న మోదీ.. ఈ రాష్ట్రం ఎంత బలంగా ఉంటే మన దేశం అంత వేగంగా అభివృద్ధి చెందుతుందని ప్రధాని మోదీ అన్నారు.

## సామాన్యుడి ఇంట్లో సీఎం రేవంత్ రెడ్డి భోజనం..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేశారు. శ్రీ రామనవమి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాకలో ఆయన పర్యటించారు. ఈ మేరకు లబ్ధిదారుడు శ్రీనివాస్ కుటుంబ కష్టసుఖాల గురించి సీఎం రేవంత్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఇక ఉదయం భద్రాచలంలో నిర్వహించిన సీతా రాముల కల్యాణోత్సవానికి హాజరైన సీఎం స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన విషయం తెలిసిందే.
అక్కడి సన్న బియ్యం లబ్ధిదారుడు శ్రీనివాస్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో కలసి సీఎం రేవంత్ రెడ్డి సహపంక్తి భోజనం చేశారు. అలాగే సీఎం వెంట వెళ్లిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు కూడా అక్కడే సీఎంతో కలిసి భోజనం చేశారు.

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం ఉత్తమ్ కుమార్ రెడ్డి మార్చి 30న ప్రారంభించిన విషయం తెలిసిందే. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ లో ఏర్పాటు చేసిన సభలో ఈ స్కీంను ప్రారంభించారు. అయితే రాష్ట్రంలో ఏప్రిల్ నెల నుంచి సన్నబియ్యం పంపిణీ ప్రారంభవుతుందని సీఎస్ శాంతి కుమారి తెలిపిన విషయం విదితమే. అలాగే దాదాపు 10 లక్షల కొత్త రేషన్‌కార్డులు జారీ కానున్నాయని ఆమె పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీ వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు భారం పడుతుందని చెప్పారు. ధనవంతుల లాగే పేదవారు కూడా సన్నబియ్యం తినాలని కోరుతున్నారని చెప్పారు. గత ఏడాది 1.56 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తిని సాధించినట్లు తెలిపారు. దేశంలో ఎక్కువగా వరి పండించిన రాష్ట్రంగా తెలంగాణ ఉందని.. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇంత భారీగా వరి ఉత్పత్తి జరగలేదని చెప్పుకొచ్చారు. సన్న బియ్యం పండిస్తే బోనస్ కూడా అందిస్తున్నామని తెలిపారు.

## ఒవైసీ అరుపులకు ఎవరు భయపడరు

పార్లమెంట్‌లో వక్ఫ్ బిల్ పాస్ అయిందని ఒవైసీ బ్రదర్స్ గగ్గోలు పెడుతున్నారని గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ వ్యంగ్యంగా అన్నారు. ఆ బ్రదర్స్ అరుపులకు ఇక్కడ ఎవరు భయపడరని ఆయన పేర్కొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం గోషామహల్‌లో ఎమ్మెల్యే రాజా సింగ్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. త్వరలో మోదీ.. భారత్‌ను హిందు రాష్ట్రంగా చేసే దిశగా కృషి చేస్తున్నారని చెప్పారు. మనమంతా ఐక్యంగా ప్రధాని మోదీకి అండగా నిలవాలని ఈ సందర్భగా ప్రజలకు ఆయన పిలుపు నిచ్చారు.

ముస్లింలను మోసం చేస్తున్న వ్యక్తి ఒవైసీ అని ఆయన అభివర్ణించారు. ఒక వైపు మోడీ, మరో వైపు యోగి ఇద్దరి వైపు దేశం మొత్తం చూస్తుందన్నారు. రామ్ మందిర్ నిర్మాణం జరగదని ఓవైసీ భావించారని రాజా సింగ్ చెప్పారు. కానీ శ్రీరామనవమి రోజు జనసంద్రాని చూసి ఒవైసీ కంగుతిన్నాడని పేర్కొన్నారు.
స్వాతంత్రం వచ్చినప్పటి భారత దేశం కాదు ఇదని.. ప్రస్తుతం ఇది మోదీ భారత్ అని ఆయన అభివర్ణించారు. గతంలో రామ భక్తులు ఆలోచన, ఓర్పు తో ఉండేవారని గుర్తు చేశారు. కానీ అప్పుడు ఆలోచించినట్లు ఇపుడు వారు లేరన్నారు. అంతేకాదు.. ఏదైనా ఎదుర్కోడానికి వారంతా సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. గతంలో భారత్‌లో జిహాద్ పాతుకుపోయిందని.. కానీ మోదీ వచ్చిన తర్వాత ఎవరైనా జిహాద్‌కు పాల్పడాలంటే.. భయపడుతున్నారన్నారు. ఎందుకంటే జిహాద్‌కు పాల్పడితే ఇంట్లోకి బుల్డోజర్‌లు వస్తాయనే భయం వారిలో నెలకొందని చెప్పారు.
వక్ఫ్ బోర్డ్ బిల్ పార్లమెంట్‌లో పాస్ చేశారని గుర్తు చేశారు. వక్ఫ్ బోర్డ్ పేరు మీద ఎన్నో భూములు కబ్జాకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఎలాంటి పాత్రలు, రిజిస్ట్రేషన్ లేకుండా వక్ఫ్ భూములంటూ బోర్డులు పెట్టిన సందర్భాలున్నాయిని గుర్తు చేశారు. వక్ఫ్ బోర్డ్ రాక ముందు వాళ్ళకు 4 వేల ఎకరాల భూములు మాత్రమే ఉండేవని.. కానీ ఆ బోర్డును అడ్డం పెట్టుకొని దాదాపు 9 లక్షల 50 ఎకరాల భూములను కబ్జా చేశారన్నారు. ప్రధాని మోదీ బిల్లు తేవడం ముస్లింకు వ్యతిరేకంగా కాదని.. వారి నిజమైన భూములకు రక్షణ కల్పిస్తారని ఎమ్మెల్యే రాజా సింగ్ స్పష్టం చేశారు.

## మా పోరాటం ఇంకా ముగియలేదు.. కంచ గచ్చిబౌలి భూములపై కేటీఆర్ బహిరంగ లేఖ

భవిష్యత్ తరాల కోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు చేసిన అద్భుతమైన పోరాటంపై కాంగ్రెస్ ప్రభుత్వం అపవాదులు వేస్తూ, బెదిరింపులకు దిగుతున్న సందర్భంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విద్యార్థులకు, పర్యావరణ కార్యకర్తలకు, ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు 400 ఎకరాల కంచె గచ్చిబౌలి అడవిని కాపాడేందుకు నిస్వార్థంగా, ఉదాత్తమైన లక్ష్యాలతో చేపట్టిన ఆందోళన అద్భుతమని, పర్యావరణం కోసం విద్యార్థులు చేస్తున్న పోరాటానికి కలిసి వచ్చిన ప్రతి ఒక్కరికీ కేటీఆర్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వం విద్యార్థుల పోరాటాన్ని తక్కువ చేసి చూపాలన్న కుట్రతో అనేక అపవాదులు వేస్తున్నా, నిస్వార్థమైన విద్యార్థి-ప్రజా పోరాటాలు ఎప్పటికైనా విజయం సాధిస్తాయని తన లేఖలో పేర్కొన్నారు. వందల రకాల జంతుజాలం, వృక్షజాతులతో ఉన్న ప్రాంతాన్ని కాపాడేందుకు, భవిష్యత్ తరాలకు అందించేందుకు విద్యార్థులు చేసిన పోరాటానికి దేశంలోని వివిధ రంగాల ప్రముఖులు కలిసి రావడం దీనికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఒక రియల్ ఎస్టేట్ దళారి మాదిరి ఆర్థిక ప్రయోజనాల కోసం ఆలోచించకుండా, భవిష్యత్ ప్రయోజనాల కోసం కంచె గచ్చిబౌలి వేలాన్ని పూర్తిగా విరమించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం అటెన్షన్ డైవర్షన్ కోసం, బెదిరింపు ధోరణిలో ఏకో పార్క్ ఏర్పాటు అంటూ, ఫోర్ట్ సిటీకి సెంట్రల్ యూనివర్సిటీ తరలింపు అంటూ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి మొదలుకొని ప్రతి కాంగ్రెస్ నాయకుడి వరకూ పక్కా కుట్రతో మాట్లాడుతున్న మాటలను కేటీఆర్ తన లేఖలో ఎండగట్టారు. 50 సంవత్సరాలకు పైగా సెంట్రల్ యూనివర్సిటీ పర్యావరణ పరిరక్షణకు, విజ్ఞానానికి కేంద్రంగా నిలిచిందని, కాంగ్రెస్ పార్టీ ప్రాపగండ చేస్తున్న ఏకో పార్క్ కన్నా గొప్పగా పర్యావరణ సమతుల్యత కలిగిన క్యాంపస్‌గా నిలిచిందని కేటీఆర్ తెలిపారు.

విద్యార్థుల పోరాటం ఫలించి సుప్రీంకోర్టు ప్రభుత్వం చేసిన పర్యావరణ హత్యను అడ్డుకున్నదని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రల నేపథ్యంలో ఈ పోరాటం పూర్తిగా అయిపోలేదని కేటీఆర్ తన లేఖలో తెలిపారు. 400 ఎకరాల పర్యావరణాన్ని కాపాడేందుకు పోరాటం ఇంకా మిగిలి ఉందని, ప్రభుత్వ కుట్రలను, బెదిరింపులను, దుష్ప్రచారాన్ని దాటుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని కేటీఆర్ తెలియజేశారు. ఈ పోరాటానికి విద్యార్థులు, పర్యావరణవేత్తలు, ప్రముఖులు, తెలంగాణ ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు.

ఇప్పటికే మా పార్టీ తరఫున 400 ఎకరాల పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ప్రకటించిన విషయాన్ని కేటీఆర్ తెలియజేశారు. ప్రకృతికి విఘాతం కలగకుండా, యూనివర్సిటీకి ప్రమాదం రాకుండా బి ఆర్ ఎస్ పార్టీ విద్యార్థులకు అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ప్రభుత్వం సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల స్ఫూర్తిని, విద్యార్థుల ఆందోళనను దృష్టిలో ఉంచుకొని, పర్యావరణం కోసం 400 ఎకరాలను వేలం వేసే ప్రయత్నాన్ని పూర్తిగా విరమించుకుంటున్నట్లు వెంటనే ప్రకటించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అప్పటిదాకా ప్రస్తుత పోరాటాన్ని కొనసాగిద్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## పాలనపై పట్టులేని రేవంత్ రబ్బర్ స్టాంప్ సీఎం: బండి సంజయ్

తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి రబ్బర్ స్టాంప్ లా మారారని కేంద్ర మంత్రి బండి సంజయ్ సెటైర్ వేశారు. ముఖ్యమంత్రికి పాలన మీద పట్టులేకుండా పోయిందని.. రాష్ట్ర మంత్రులను ఏఐసీసీ నిర్ణయించడం ఏంటి? అని ప్రశ్నించారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పు రస్కరించుకుని కరీంనగర్ లో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రివర్గంలో ఎవరుండాలనేది కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయిస్తుందనడం విడ్డూరం.

రాష్ట్రాన్ని దోచుకుని ఢిల్లీ పెద్దలకు కప్పం కడు తున్నారు. హెచ్ సీయూ భూముల వ్యవహారమే ఇందుకు కారణం. కాంగ్రెస్ అవినీతి పాలనను అంతం చే యాల్సిన సమయం ఆసన్నమైంది. హైదరాబాద్ ను మజ్లిస్ కు అప్పగించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీపడుతున్నాయి. సన్న బియ్యం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం భరించేది రూ.10లే. ఆ విషయాన్ని తెలుసుకుని మంత్రులు, కాంగ్రెస్ నేతలు మాట్లాడితే మంచిది' అని బండి సంజయ్ సూచించారు.

## కృష్ణా ,గోదావరి జలాల్లో మన వాటా మనకు దక్కాల్సిందే : ఉత్తమ్


కృష్ణా, గోదావరి జలాల్లో న్యాయపరమైన వాటా కోసం కొట్లాడాలన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. జలసౌధలో ఇరిగేషన్ అధికారులు, సీనియర్ అడ్వొకేట్, ఇరిగేషన్ ఆఫీసర్స్, లీగల్ కన్సల్టెంట్ తో ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక భేటి నిర్వహించారు.

కృష్ణా ట్రిబ్యునల్ లో ప్రభుత్వం తరపున జస్టిస్ వైద్యనాథ్ వాదనలు వినిపించనున్న సంగతి తెలిసిందే. కృష్ణా ట్రిబ్యునల్ ముందు సమర్పించిన వాదనలపై మంత్రికి వివరించారు. అలాగే ఏప్రిల్ 15,16,17న జరిగే వాదనలపై సీనియర్ న్యాయవాది వైద్యనాథ్ ఉత్తమ్ కు వివరించారు. కృష్ణా జలాల్లో న్యాయపరమైన వాటా కోసం వాదనలు కొనసాగిస్తామన్నారు.

ఈ సందర్బంగా నిజమైన వాటా దక్కేలా ప్రభుత్వం తరపున వాదనలు వినిపించాలని సూచించారు ఉత్తమ్. చట్టపరంగా తెలంగాణ నీటి హక్కులను సాధించాలన్నారు. లీగల్ టీంకు ప్రభుత్వం తరపును ఫుల్ సపోర్ట్ ఉంటుందన్నారు. దశాబ్ధాలుగా నీటి కేటాయింపుల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు. అవసరమైతే ట్రిబ్యునల్ ముందు తానే హాజరవుతానన్నారు ఉత్తమ్.

## దేశంలో గ్రోత్ రేట్ రాష్ట్రాల్లో టాప్ లిస్టులోకి దుసుకొచ్చిన ఏపీ

దేశంలో గ్రోత్ రేట్ రాష్ట్రాల్లో టాప్ లిస్ట్ లోకి ఆంధ్రప్రదేశ్ వచ్చింది.. 2024-25 సంవత్సరానికి గ్రోత్ రేట్ లో రెండవ స్థానంలోకి ఏపీ.. కాన్ స్టెంట్ ప్రైసెస్ లో 8.21 శాతం గ్రోత్ రేట్ తో దేశంలో రెండో స్థానంలో ఏపీ.. 9.69 శాతం గ్రోత్ రేట్ తో దేశంలో మొదటి స్థానంలో తమిళనాడు.. ఆంధ్రప్రదేశ్ గ్రోత్ రేట్ ను నిర్ధారిస్తూ సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ నివేదిక విడుదల చేసింది.



ఇక, ఏడాది కాలంలో 2.02 శాతం పెరిగి 8.21 శాతంగా నమోదు అయింది. కరెంట్ ప్రైసెస్ విభాగంలో 12.02 శాతంగా ఎపి గ్రోత్ రేట్.. ఏపీ వృద్దిరేటు దేశంలో రెండో స్థానానికి చేరడంపై ఆంధ్రప్రదేశ్ ఈజ్ రైజింగ్ అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో రాష్ట్రం గాడిన పడడంతో పాటు కాన్ఫిడెన్స్ పెంచేలా వృద్ధి రేటు సాధించామన్నారు. వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు, ఇంథన రంగం సహా పలు రంగాల్లో తీసుకొచ్చిన పాలసీలతో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని వెల్లడించారు. గ్రోత్ రేట్ వృద్ది రాష్ట్ర ప్రజల సమిష్టి విజయం అంటూ అభినందనలు తెలిపారు. బంగారు భవిష్యత్ కోసం కలిసి ప్రయాణాన్ని కొనసాగిద్దామని రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

## 'ఫస్టియర్ ఎకానమీ స్టూడెంట్‌ని అడగండి': ప్రధాని మోదీ వ్యాఖ్యలపై చిదంబరం

తమిళనాడుకు కేంద్రం గతంలో కంటే నిధులు పెంచినప్పటికీ.. కొందరు నిరాశే వ్యక్తం చేస్తున్నారంటూ ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ ఆర్థికమంత్రి పి.చిదంబరం స్పందించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. "ప్రధాని సహా కేంద్రమంత్రులు 2004-14తో పోలిస్తే.. 2014-24 మధ్య కాలంలో తమిళనాడుకు అధికంగా నిధులు ఇచ్చామని పదే పదే చెబుతున్నారు. రాష్ట్రానికి రైల్వే ప్రాజెక్టుల కోసం గతంలో కంటే ఏడు రెట్లు నిధులు పెంచామని ప్రధాని చెప్పారు. ఫస్టియర్ ఎకానమీ విద్యార్థిని అడగండి. 'ఎకానమీ మ్యాట్రిక్' ఎప్పుడూ గతేడాది కంటే ఎక్కువగానే ఉంటుందని చెబుతారు. జీడీపీ గతంలో కంటే ఇప్పుడు పెరిగింది. కేంద్ర బడ్జెట్ మొత్తం మునుపటి కంటే పెరుగుతుంది. ప్రభుత్వ మొత్తం ఖర్చులూ అంతే. మీ వయసు కూడా గతేడాది కంటే పెరిగింది. అంకెల పరంగా ఆ సంఖ్య పెద్దగానే కనిపించి ఉండొచ్చు. కానీ, జీడీపీ పరంగా లేదా మొత్తం వ్యయ నిష్పత్తి పరంగా అది ఎక్కువగా ఉందా?" అని ప్రశ్నించారు.

రామేశ్వరంలో పాంబన్ వంతెనను ప్రారంభించిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. గత యూపీఏ పాలనలో కన్నా ఎన్డీయే పాలనలోనే ఎక్కువ నిధులు ఇస్తున్నట్లు చెప్పారు. 2014 వరకు రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.900 కోట్లు కేటాయిస్తే.. ఎన్డీఏ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే రూ.600కోట్లు కేటాయించిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలపై చిదంబరం కౌంటర్ ఇచ్చారు.

## 'హైదరాబాద్‌లో కూర్చొని మాట్లాడటం కాదు.. అది చేసిన కేసీఆర్ పుణ్యం'

కాళేశ్వరం ప్రాజెక్టు అనేది ఉత్తర తెలంగాణకు వర ప్రదాయిని.. హైదరాబాద్‌లో కూర్చొని కాళేశ్వరం కూలిందని చెప్పడం కాదు అంటూ ఘాటు విమర్శలు చేశారు మాజీ మంత్రి హరీష్ రావు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును చిన్నచూపు చూస్తున్నది. అన్ని రకాలుగా ప్రభుత్వాన్ని నిద్ర లేపే ప్రయత్నం చేశాం అంటూ వ్యాఖ్యలు చేశారు.

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆదివారం.. చిన్న కోడూరు మండలం చౌడారం గ్రామం వద్ద బిక్క బండకు వెళ్లే కాలువకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ..'కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నేడు రంగనాయక సాగర్ రిజర్వాయర్ నుండి బిక్క బండ గుట్టకు నీళ్ళు విడుదల చేయడం జరిగింది. గత ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో భూసేకరణ కోసం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును చిన్నచూపు చూస్తున్నది. ఇవ్వాళ ప్రాజెక్టులో నీళ్ళు ఉన్నాయి. రంగనాయక సాగర్ లో, కొండపోచమ్మ, మిడ్ మానేరు లో నీళు ళ ఉన్నాయి. కక్షపూరితంగానే ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. కొత్తగా ఒక్క ఎకరం భూ సేకరణ చేయడం లేదు.

కేసీఆర్ ప్రాజెక్టులు కట్టి సిస్టం అంత రెడీ చేశారు. పంపు హౌస్‌లు, రిజర్వాయర్లు, సబ్ స్టేషన్లు, మెయిన్ కెనాల్స్, డిస్ట్రిబ్యూషన్ కెనాల్స్ అన్ని రెడీగా ఉన్నాయి. కేవలం భూ సేకరణ చేసి కాలువలు తవ్వి రైతులకు నీళ్లు ఇవ్వాల్సింది ఉంది. కానీ, ఈ సంవత్సరం కాలంలో ఒక్క ఎకరా కూడా కాళేశ్వరం ప్రాజెక్టు కింద భూసేకరణ చేయలేదు. చేయకపోవడం వల్ల చాలా చోట్ల కూడా రైతులు సొంత డబ్బులు పెట్టుకొని రైతులే స్వచ్ఛందంగా కాలువలు తవ్వుకొని నీళ్లు తీసుకున్న సందర్భం ఉన్నది.

కొండెంగులకుంట, బిక్కబండ రైతులు అందరూ వస్తే.. స్వంత డబ్బులతో మిషన్లు పెట్టి.. స్వంత డబ్బులు పెట్టి, భూ సేకరణలో నష్ట పోతున్న వారికి డబ్బులు ఇచ్చి కాలువలు తవ్వి నీళ్లు అందిస్తున్నాం. ప్రభుత్వం పనిచేయట్లేదు. ప్రేమతో పని చేయాలి కానీ కక్షతో పని చేస్తున్నది. నిన్న కూడా ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడాను. పిల్ల కాలువలు తవ్వితే రైతులకు ఆయకట్టు పెరుగుతుంది. కనీసం 15, 20 కోట్లు భూసేకరణకు విడుదల చేయండి అని కోరాను.

అసెంబ్లీలో కూడా కట్ మోషన్ ఇచ్చి నిరసన తెలపడం జరిగింది. అన్ని రకాలుగా ప్రభుత్వాన్ని నిద్ర లేపే ప్రయత్నం చేశాం. కాళేశ్వరం ప్రాజెక్టు అనేది ఉత్తర తెలంగాణకు వర ప్రదాయిని. కోకాకోలా ఫ్యాక్టరీ కూడా కాళేశ్వరం నీళ్లు ఉండబట్టి వచ్చింది. రైతులకు ఎంతో ఉపయోగపడుతుంది కాళేశ్వరం ప్రాజెక్టు. ప్రభుత్వం ఆలస్యం చేయకుండా కుంగిన ఒకటో రెండో పిల్లర్లను మరమ్మతులు చేసి నీళ్ళు ఇవ్వాలని కోరుతున్న. కాంగ్రెస్ వచ్చాక ఖమ్మంలోని పెద్దవాగు, సుంకిశాల, ఎస్ఎల్బిసి సొరంగం, వట్టెం ప్రాజెక్టులు కూలిపోయాయి. కాళేశ్వరం అంటే మెగా ప్రాజెక్టు. కాళేశ్వరం ద్వారా సిద్ధిపేట నియోజకవర్గంలో 52 వేల ఎకరాలకు నీళ్లు అందిస్తున్నాం. ఇది కేసీఆర్ చేసిన పుణ్యం. హైదరాబాద్ లో కూర్చొని కాళేశ్వరం కూలిందని చెప్పడం కాదు. సిద్ధిపేట ఒక్కటే కాదు ఎన్నో నియోజకవర్గాలకు నీళ్ళు అందుతున్నాయి. ఇప్పటికైనా గోబెల్స్ ప్రచారం ఆపి భూ సేకరణ చేసి కాలువలు తవ్వి రైతాంగానికి నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం' అంటూ వ్యాఖ్యలు చేశారు

## బండి సంజయ్‌కు టీపీసీసీ స్ట్రాంగ్ కౌంటర్

కేంద్ర మంత్రి, ఎంపీ బండి సంజయ్ కు టీపీసీసీ స్ట్రాంగ్ కౌంటరిచ్చింది. నోటికొచ్చింది మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని, బండి సంజయ్ ఖబర్దార్ అంటూ హెచ్చరించారు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈ మేరకు మహేష్ కుమార్ గౌడ్ పత్రికా ప్రకటన విడుదల చేశారు.' దమ్ముంటే బీసీల 42 శాతం రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్లో చేర్చేలా చట్టబద్ధత కోసం ప్రధానిని ఒప్పించే దమ్ముందా?,లి ఢిల్లీ పెద్దలకు భయపడే తెలంగాణ బిజెపి నేతలు బీసీల ధర్నాకు మొహం చాటేశారు.

రాష్ట్ర అధ్యక్షుడిగా ఢిల్లీ పెద్దలకు గులాం గిరి చేసిన పనులు మర్చిపోయావా బండి సంజయ్. రాష్ట్ర అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి చెప్పులు మోసిన చరిత్ర నీది నోటికొచ్చింది మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు. కాంగ్రెస్ పార్టీ అనేది జాతీయ పార్టీ. ఏదైనా సమిష్టి నిర్ణయాలు ఉంటాయి. అసెంబ్లీ పార్లమెంట్ ఎమ్మెల్సీ ఎన్నికల వలె స్థానిక సంస్థలు ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీజేపీ బిఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం ఒంటరిగా పోటీ చేసే దమ్ము లేకనే రహస్య మిత్రులు బిఆర్ఎస్ తో చీకటి ఒప్పందం. బండి సంజయ్ లో రోజురోజుకు అభద్రత భావం పెరిగిపోతుంది.

మోదీ, అమిత్ షా అనుమతి లేకుండా కనీసం టిఫిన్ కూడా చెయ్యడు. సొంత పార్టీ కార్యకర్తలే బండి సంజయ్ వైఖరిపై గుర్రుగా ఉన్నారు. అధ్యక్ష పదవి రాదని తెలిసి బండి సంజయ్ ఆగమాగం అయితుండు. గుర్తింపు కోసమే తాను కేంద్రమంత్రిని అని మర్చిపోయి దిగజారి బండి సంజయ్ మాట్లాడుతుండు. బీజేపీలో ఉనికి కోసం బండి సంజయ్ ఆరాటం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి బండి సంజయ్ కి కనిపించకపోవడం విడ్డూరం. సుదీర్ఘ కాలం అయినా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నియామకం చేసుకోలేని బీజేపీకి కాంగ్రెస్ హై కమాండ్ గురించి మాట్లాడే హక్కే లేదు.

సీఎం రేవంత్ రెడ్డి పూర్తి పట్టు సాధించి బట్టే బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు ఆమోదం లభించిందని అవగాహన లేకుండా బండి మాట్లాడుతున్నారు. హెచ్ సీయూ అంశం ఉన్నత న్యాయ స్థాన పరిదిలో ఉంది. ప్రభుత్వం కమిటీ వేసింది. రాజకీయ అవసరాల కోసం బండి సంజయ్ మాట్లాడడం సమంజసం కాదు. మైనార్టీ హక్కుల కోసం నిలబడి కాంగ్రెస్ వక్ఫ్ బోర్డు బిల్లు పై నిర్ణయం తీసుకుంది.
కార్పొరేట్ సంస్థలను నయన భయానా బెదిరించి నిధులు రాబట్టుకున్న బీజేపీ నంబర్ వన్ గా నిలిచింది.

సన్న బియ్యం బీజేపీ ఇస్తుంటే దేశం మొత్తం ఇవ్వచ్చు కదా?, సన్న బియ్యంతో తెలంగాణలో నిరుపేదలకు అసలైన పండుగను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. దేశ చరిత్రలో నిలిచిపోయే కుల గణన, బీసీ బిల్లు, ఎస్సీ వర్గీకరణ సన్న బియ్యంను కాంగ్రెస్ హయంలో అమలు అయ్యాయి' అని స్పష్టం చేశారు.

## బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేవూరు ధర్మేందర్ రెడ్డి తల్లి మృతి.

**-ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి.**



మోత్కూర్ 6ఏప్రిల్(క్రాంతి న్యూస్): మోత్కూరు మండలం దాచారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి తల్లి(పెద్ద) నేవూరి పిచ్చమ్మ గారు శనివారం సాయంత్రం మృతి చెందడంతో మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి,మాజీ రాష్ట్ర అయిల్ ఫెడ్ చైర్మన్, బి ఆర్ఎస్ భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి, మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలు నేవురి పిచ్చమ్మ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు జంగ శ్రీను అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షులు కొమ్మడి ప్రభాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు కొనతం యాకూబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేంద్ర నాథ్ మదర్ డైరీ డైరెక్టర్, మాజీ ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీనరసింహారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్ బిఆర్ ఎస్ నాయకులు మర్రి అనిల్, దాసరి తిరుమలేష్, బిఆర్ఎస్ జిల్లా నాయకురాలు బండా స్వరూప, దాచారం గ్రామ మాజీ సర్పంచ్ అందెం రాజిరెడ్డి, నాయకులు బొనుగ నరేందర్ రెడ్డి, పాటిమట్లా గ్రామ మాజీ సర్పంచి దండేబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## డెక్కన్ టీ స్టాల్ ప్రారంభం



మోత్కూర్, 06ఏప్రిల్ (క్రాంతి న్యూస్)మోత్కూర్ పట్టణ కేంద్రంలోని చెరువు కట్ట వద్ద డెక్కన్ టీ స్టాల్‌ను యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి గారు ఆదివారం ఉదయం ప్రారంభించారు ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, స్థానిక యువత పాల్గొన్నారు.

ఈ స్టాల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ సోమిరెడ్డి గారు "యువత కృషి చేస్తే అవకాశాలు కల్పించుకోవచ్చు. స్వయం ఉపాధి వైపు దృష్టిపెట్టడం అభినందనీయమైందే. నాణ్యతతో కూడిన సేవలు ప్రజలకు అందించాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు.ఈ స్టాల్ ద్వారా స్థానికులకు తక్కువ ధరలో మంచి టీ, ఇతర పానీయాలు అందుబాటులోకి రానున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రజలకు విశ్రాంతి, స్నేహసమ్మేళనానికి ఇది మరొక కొత్త కేంద్రంగా మారనుంది.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, వల్లంబట్ల రవీందర్రావు అడ్డగూడూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్ గౌడ్,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జినుకల కనకయ్య, మార్కెట్ డైరెక్టర్ ఎండీ. సమీర్,టౌన్ కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్న గౌడ్,ఎన్ఎస్ యూ ఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్,ప్రముఖ వ్యాపార వేత్త పల్లెర్ల వెంకన్న గుప్తా,సీపీఎం జిల్లా నాయకులు బొల్లు యాదగిరి,కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అలీ,చిర్రాబోయిన కొమురయ్య,మర్రి ఆనందం తదితరులు పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**మోత్కూరు మండలంలోని పలు గ్రామంలో వేడుకలు**



మోత్కూర్ 6ఏప్రిల్(క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ ఆవిర్భావ వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు, గుదే మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బిజెపి నాయకులు.ఈ సందర్భంగా గుదే మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6వ తేదీన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం జరిగింది. నాటి నుండి నేటి వరకు నేషన్ ఫస్ట్ - పార్ట్ సెకండ్ - సెల్ఫ్ లాస్ట్ అనే నినాదంతో ముందుకు వెళుతూ అంత్యోదయ సిద్ధాంతాన్ని ఆధారంగా పనిచేస్తూ, పార్టీ 2 ఎంపీ సీట్లతో ప్రారంభమై, నేడు కొన్ని రాష్ట్రాలలో అధికారంలో ఉన్నామంటే, కోట్లాది మంది కార్యకర్తల నిబద్ధత, జాతీయభావం కారణంగా, పార్టీకోసం తమ జీవితాలను త్యాగం చేసిన నాయకులు, మరియు కార్యకర్తలందరినీ స్మరణ చేసుకుంటూ 45 వ పార్టీ, ఆవిర్భావ దినోత్సవం, మోత్కూర్ మండల కేంద్రంలోని పనుకబండ, పాలడుగు,అనాజిపురం, రాగి బావి, గ్రామాల్లో బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో 21,22,23,24,29 బూతులలో 45,వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో, జిల్లా నాయకులు, ఏనుగు జితేందర్ రెడ్డి, పోచం సోమయ్య, దీటి సందీప్, రాధారపు మల్లేశం, గుంటి సతీష్, నల్లపోగుల వెంకన్న, నోముల వెంకన్న, బత్తిని సతీష్, పైళ సతీష్, నాయిని ఉపేందర్, ముక్కామల గణేష్, ఆళ్ల శివప్రసాద్, ఎస్సీ మోర్చా కొంపెల్లి గణేష్, బరిగల శేఖర్, మచ్చగిరి, లెల్లల బాల నరసయ్య, కడమంచి సైదులు, కమ్మగాని సైదులు, బత్తిని మల్లేష్, మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



**సి.ఐ.టి.యు అఖిల భారత వ్యవస్థాపక అధ్యక్షులు**

## కామ్రేడ్ బి.టి రణదివే 35 వ వర్ధంతి వేడుకలు



మోత్కూర్ 6ఏప్రిల్( క్రాంతి న్యూస్): కార్మిక ఉద్యమ నాయకులు సి.ఐ.టి.యు అఖిల భారత వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బి.టి రణదీవే గారి 35 వ వర్ధంతి సందర్భంగా మోత్కూర్ మండల బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మోత్కూర్ స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కార్మికులు పాల్గొని బీ.టీ రణదీవే గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు జిల్లా నాయకులు కూరెళ్ళ నరసింహ గారు మరియు సి.పి.ఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లు యాదగిరి గారు పాల్గొని సంయుక్తంగా మాట్లాడుతూ 1970లో ఐక్యతా పోరాట మనే నినాదంతో సి.ఐ.టి.యు సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ ఏర్పడిందన్నారు. సి.ఐ.టి.యు కు మొట్ట మొదటి అధ్యక్షులుగా 1970లో ఎన్నికయ్యారు అన్నారు. జౌలి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న కార్మికుల ఉద్యమ నాయకురాలు విమలా గారిని 1949లో వివాహం చేసుకున్నారని అన్నారు. 1979లో శ్రామిక మహిళల మహాసభలు నిర్వహించారని శ్రామిక మహిళల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని, దేశంలో సగ భాగంగా ఉన్న మహిళలు ఉద్యమాల్లో కి రావాలని, వారిని ప్రోత్సహించాలని అన్నారు. వారి ప్రత్యేక సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కులం - మతం వ్యక్తిగతంగా ఉండాలి. కానీ కులం తో పాటు కులతత్వం ఉండరాదు. కుల ఉన్మాదం ఉండరాదని అన్నారు కులం- వర్గం- ఆస్తి సంబంధాలు అనె పుస్తకాన్ని కామ్రేడ్ బి.టి రణదివే గారు రచించారు. వారు జీవించినంత కాలం సోషలిజం స్థాపన కోసం కృషి చేశారని అనేక దఫాలు పోలీసులు అరెస్టులు జైలుకు వెళ్లడం జరిగిందని సంవత్సరాల తరబడి జైల్లో గడిపారని జైల్లో కూడా ఖైదీల సమస్య పరిష్కారం కోసం ఉద్యమించారు .ఖైదీలకు మార్క్సిస్టు తత్వ శాస్త్రాన్ని క్లాసులు బోధించారు. కార్మిక వర్గ రాజ్య స్థాపన కోసం పనిచేయడమే కామ్రేడ్ బి.టి రణదివే గారికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు ఎస్ కే శ్రీను గారు,ఉపాధ్యక్షులు కందుకూరి నరసింహ గారు,సహాయ కార్యదర్శి కూరెళ శ్రీశైలం గారు, కూరెళ్ళ రోశయ్య గారు, జిట్ట మల్లేష్ , వరికుప్పల పరమేష్ , రాజు, మహేష్ , యాదయ్య తదితరులు పాల్గొన్నారు

**ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా**

## శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం




మోత్కూర్ 6ఏప్రిల్(క్రాంతి న్యూస్):మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీరామనవమిని పురస్కరించుకొని స్థానిక ఆర్యవైశ్య భవనంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పురోహితులు పారునంది హరిబాబు శర్మ శాస్త్రోక్తకంగా, వేదమంత్రాల నడుమ కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణానికి ముందుగా రామ, సీత, లక్ష్మణ, ఆంజనేయ ఉత్సవ విగ్రహాలను స్థానిక సాయిబాబా ఆలయం వద్ద నుంచి భజనలతో ప్రదర్శనగా ఆర్యవైశ్య భవనమునకు తీసుకవచ్చారు. పట్టణ అధ్యక్షుడు మొగుళ్ళపల్లి సోమయ్య, ధనమ్మ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సోమ వెంకటేశ్వర్లు, మొగుళ్ళపల్లి సోమయ్య, సోమలింగయ్య, బుస్స రవి, గౌరు శ్రీనివాస్, ఇమ్మడి రమేష్, గుండ బాలాజీ, గందె కృష్ణమూర్తి, ఇమ్మడి లక్ష్మయ్య దంపతులు స్వామివారి కళ్యాణం లో కూర్చున్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగరాజు, కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు బుక్క విశ్వనాథం, బుస్స శ్రీనివాస్, గౌరు చంద్రశేఖర్, బుక్క రాజయ్య, సోమ రాజేశ్వర్,గుజ్జ సత్యనారాయణ, బుక్క రమేష్, బుక్క శ్రీనివాస్, మాశెట్టి లక్ష్మీనారాయణ, బండారు పాండరయ్య, మొగుళ్ళపల్లి చంద్రశేఖర్, అనంతుల అశోక్, రాపాక శంకర్, అనంతుల వెంకటేశ్వర్లు, మురారి శెట్టి వెంకటయ్య, గౌరు ప్రకాష్, తొడుపునూరి భిక్షం, గుజ్జ ఆంజనేయులు, శామిశెట్టి ఉపేందర్, ముక్క సత్యం, వివిధ పార్టీల నాయకులు గుండగోని రామచంద్రు గౌడ్, చాడ మంజుల, కొణతం నాగార్జున రెడ్డి, దొంతినర్సింహారెడ్డి, కాంబోజు మహేందర్, బయ్యని రాజు,ఎడ్ల శ్రీనివాస్, సజ్జనం మనోహర్, సూరోజు భాస్కరాచారి, పట్టణ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆపన్న హస్తం

**-గుండగొని రామచంద్ర గౌడ్**






మోత్కూర్ 6ఏప్రిల్( క్రాంతి న్యూస్)తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశాల మేరకు ఈరోజు మోత్కూరు మున్సిపాలిటీ కి చెందిన హన్మకొండ చంద్రయ్య కు రూ 60,000 ఊట్కూరు సతీశ్ కు రూ31000 చెక్కులను మోత్కూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండగొని రామచంద్ర గౌడ్ అందజేశారు. నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆపన్న హస్తం లా ఆదుకొంటోందని రామచంద్రు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఊట్కూరు సతీష్, హన్మకొండ చంద్రయ్య కుటుంబ సభ్యులు ఎం.ఎల్. ఏ మందుల సామెల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మోత్కూరు మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, మార్కెట్ డైరెక్టర్స్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, పోచాం జగన్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, పోలినేని స్వామి రాయుడు,అవిశెట్టి రాజు, చిర్రబోయిన కొమురయ్య, బయ్యని రాజు,అవిశెట్టి స్వామి, బద్ధం వెంకట్ రెడ్డి, పోలోజు శేఖరా చారి,లక్ష్మణ్ పాల్గొన్నారు

# 4 ఏళ్ల బాలుడి మెడ కొరికేసిన కుక్క..

## దాడుల నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలివే..

గుంటూరు , 06ఏప్రిల్ (క్రాంతి న్యూస్): గుంటూరులో దారుణ ఘటన చోటుచేసుకుంది. వీధి కుక్క దాడిలో నాలుగేళ్ల చిన్నారి ప్రాణాలు కోల్పోయాడు. గుంటూరులోని స్వర్ణభారతి నగర్‌లో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. స్వర్ణభారతి నగర్‌కు చెందిన నాగరాజు, రాణిలకు ఐజాక్ అనే నాలుగేళ్ల కొడుకు ఉన్నాడు. ఆదివారం సాయంత్రం నాగరాజు పనిమీద బయటకు వెళ్లగా.. రాణి ఇంట్లో పనిచేసుకుంటున్నారు. ఈ సమయంలో నాలుగేళ్ల ఐజాక్ ఇంటి నుంచి బయటకు వచ్చాడు. రోజూ మాదిరిగానే వీధిలో ఆడుకుంటున్నాడు. ఈ సమయంలో ఊహించని విధంగా ఐజాక్ మీద వీధి కుక్క దాడి చేసింది. విచక్షరహితంగా కరిచింది. చిన్నారి ఏడుపు విన్న స్థానికులు వెంటనే కుక్కను తరిమేశారు.

అయితే అప్పటికే వీధి కుక్క దాడిలో ఐజాక్ తీవ్రంగా గాయపడ్డాడు. మెడ, ముఖం, కాళ్లు, చేతులు, పొట్ట భాగాలపై గాయాలయ్యాయి. బాలుడిని హుటాహుటిన గుంటూరు ఆస్పత్రికి తరలించారు. గుంటూరు ఆస్పత్రిలో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ ఐజాక్ చనిపోయాడు. దీంతో ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అల్లారుముద్దుగా పెంచుకున్న కొడుకును వీధి కుక్క పొట్టనబెట్టుకుందంటూ గుండెలు పగిలేలా రోదిస్తున్నారు.

### వీధి కుక్కల దాడులు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు

మరోవైపు వేసవి కాలం కావటంతో వీధి కుక్కల దాడులు పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఆహారం, నీరు దొరక్క ఆకలి, దప్పికలతో ఈ సమయంలో వీధి కుక్కలు విచక్షణ కోల్పోయే అవకాశాలు ఎక్కువ. దీంతో రోడ్ల మీద నడుస్తూ, వాహనాలపై వెళ్లేవారి మీద అరవడం, కరవడానికి ప్రయత్నించే అవకాశాలు ఎక్కువ. ఈ నేపథ్యంలో వేసవిలో కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి. ముఖ్యంగా కుక్కలు గుంపులుగా ఉంటే వాటివైపు వెళ్లకపోవటం మంచింది. అలాగే ఒంటరిగా ఉన్న కుక్కలతోనూ కాస్త అప్రమత్తంగా వ్యవహరించడం అవసరం. వీధుల్లో వెళ్లేటప్పుడు కుక్కలు అరిస్తే.. వాటి కళ్లల్లోకి చూడకుండా వెళ్లిపోవటం మంచిదని వెటర్నరీ డాక్టర్లు చెప్తున్నారు. ఏదైనా చేయాలని ప్రయత్నిస్తే శునకాలు మరింత రెచ్చిపోయే ప్రమాదం ఉంది.




ఒకవేళ కుక్కలు దాడి చేసేందుకు మీదకు వస్తుంటే చేతుల్లో ఏవైనా వస్తువులు ఉంటే వాటిని ఉపయోగించాలి. లేకపోతే చుట్టుపక్కల కర్రలాంటి వస్తువులతో వాటిని బెదిరించి అక్కడి నుంచి వెళ్లిపోయే ప్రయత్నం చేయాలి. అలాగే కుక్కలు గట్టిగా మొరుగుతున్నప్పుడు పరిగెట్టవద్దని డాక్టర్లు చెప్తున్నారు. అలాగే చేస్తే మరింత ప్రమాదంలో పడే అవకాశం ఉంది. పరిగెడితే అవి వెంటబడే అవకాశాలు ఉన్నాయి. వీధిలో నడుస్తున్నప్పుడు కుక్కలను రెచ్చగొట్టేలా రాళ్లు విసరడం, అరవడం లాంటివి చేయకుండా ఉండాలి. ఉదయం, సాయంత్రం బయటకు వెళ్ళేటప్పుడు ఒక చిన్న కర్ర లేదా గొడుగు తీసుకెళ్లడం మంచిది. ఇక పిల్లలను ఒంటరిగా వీధిలోకి పంపకుండా జాగ్రత్తగా వ్యవహరించాలి.

అనుకోకుండా కుక్క గాటుకు గురైతే.. వెంటనే గాయాన్ని సబ్బుతో కడగాలి. సబ్బు అందుబాటులో లేని పరిస్థితిలో ధారాళంగా వస్తున్న నీటి కింద గాయాన్ని ఉంచి శుభ్రపరచాలి. అలాగే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి. టీటీ ఇంజెక్షన్, రేబిస్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించుకోవాలి.

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..

## ఒక్కొక్కరికీ రూ.5 లక్షలు ప్రయోజనం..




గుంటూరు , 06ఏప్రిల్ (క్రాంతి న్యూస్): వయోవృద్ధులకు ఉపయోగపడేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సామాజిక, ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా రాష్ట్రంలో 70 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షలు ఆరోగ్య బీమా వర్తింపజేస్తూ నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వ పథకమైన ప్రధానమంత్రి జన్‌ఆరోగ్య యోజన వయో వందన పథకాన్ని రాష్ట్రంలో 70 ఏళ్లు, ఆపైబడిన వారికి వర్తింపజేస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు రాష్ట్రంలోని పేద ప్రజల కోసం ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా రూ.25 లక్షల వరకూ ఆరోగ్య బీమా అందిస్తున్నారు. వయసుతో సంబంధం లేకుండా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారందరికీ ఏడాదికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా అందిస్తున్నారు. అయితే దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న వారికోసం పీఎంజేఏవై వయో వందన కింద రూ.5 లక్షల మేర ఉచిత బీమా అందించనున్నారు.

మరోవైపు వన్ టైమ్ ఆప్షన్ ద్వారా ఈ పథకంలో చేరే అవకాశం కల్పిస్తారు. అలాగే ప్రైవేటు బీమా పథకాల్లో ఉండే వారు, ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సురెన్స్ స్కీమ్ పరిధిలో ఇప్పటికే ఉన్న వ్యక్తులు కూడా.. పీఎంజేఏవై కింద అదనపు ప్రయోజనం పొందొచ్చు. ఇందుకోసం ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ప్రత్యేక యాప్ తీసుకురానుంది. ఈ యాప్ ద్వారా 70 ఏళ్లు దాటిన వారు ఎప్పుడైనా సభ్యులుగా చేరొచ్చు. దరఖాస్తు చేసుకుంటే జిల్లాల వారీగా కొత్త కార్డులు జారీ చేయనున్నారు.

### ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజనకు అర్హులు

70 ఏళ్లు దాటిన వారందరికీ రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా అందించేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ పథకాన్ని ప్రారంభించారు. మనదేశంలో నివాసం ఉంటున్న 70 ఏళ్లు, ఆపైబడిన వారందరూ ఈ పథకానికి అర్హులే. సామాజిక, ఆర్థిక పరిస్థితులకు సంబంధం లేకుండా ఈ పథకానికి అందరూ అర్హులే. ఇప్పటికే ఆయుష్మాన్ భారత్ పరిధిలో ఉన్న వారికి అదనపు ప్రయోజనం లభిస్తుంది. ఒక వేళ కుటుంబంలో 70 ఏళ్లు దాటిన వృద్ధులు ఇద్దరు ఉంటే చెరో రెండున్నర లక్షలు వైద్య సహాయం పొందేందుకు వీలుంది. అలాగే మూడు రోజులపాటు ఉచితంగా వైద్య చికిత్స, వైద్య పరీక్షలు, మందులు, వసతి, ఆహారం వంటి సేవలు అందిస్తారు

ఈ పథకం కింద 70 ఏళ్లు దాటిన వృద్ధులకు క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అందించాలని కేంద్ర ప్రభుత్వం చేస్తోంది. అయితే చికిత్స, ఇతరత్రా విషయంలో ఏవైనా సమస్యలు, ఫిర్యాదులు ఉంటే వెబ్‌సైట్, యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. లేదా నేషనల్ కాల్ సెంటర్ 14555ను సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు.

## తిరుమల శ్రీవారి ఆలయంలో

# ఘనంగా శ్రీరామనవమి ఆస్థానం



తిరుమల , 06ఏప్రిల్ (క్రాంతి న్యూస్): శ్రీవారి ఆలయంలో ఆదివారం శ్రీరామనవమి ఆస్థానాన్ని పురస్కరించుకొని ఆలయంలోని రంగనాయకుల మండపంలో శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనకార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతి మంత్రములు, దివ్యప్రభంధములోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే పాశురాలను వేదపండితులు పఠించారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, పేష్కార్ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సాయంత్రం 6.30 నుంచి 8 గంటల వరకు హనుమంత వాహనసేవ , రాత్రి 9 నుంచి 10 గంటల నడుమ బంగారువాకిలి చెంత శ్రీరామనవమి ఆస్థానాన్ని వేడుకగా నిర్వహించనున్నట్లు టీటీడీ అధికారులు వివరించారు. 7న శ్రీరామ పట్టాభిషేకాన్ని రాత్రి 8 నుంచి 9 గంటల వరకు బంగారు వాకిలి చెంత ఆలయ అర్చకులు శ్రీరామ పట్టాభిషేక ఆస్థానాన్ని నిర్వహించనున్నారని వెల్లడించారు.

## తాగునీటి సమస్యలు తలెత్తరాదు

అమరావతి , 06ఏప్రిల్ (క్రాంతి న్యూస్): వేసవి నేపథ్యంలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ ఆదేశించారు. ఆదివారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్షించారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజనీరింగ్ అధికారులు నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. సమస్య ఉన్న చోట తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పక్కాగా నీటి నాణ్యత పరీక్షలు చేపట్టాలని తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ పరిధిలో చేపట్టే 14 రకాల టెస్ట్‌లను రోజూ పర్యవేక్షించాలని ఆదేశించారు. వేసవిలో నీరు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న


## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా



తిరుమల , 06ఏప్రిల్ (క్రాంతి న్యూస్): మొదటిసారిగా వచ్చిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆదివారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. జస్టిస్ సంజీవ్ ఖన్నాకు ఆలయ మహాద్వారం వద్ద టీటీడీ ఈవో జె.శ్యామల రావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అర్చకులు మేళతాళాల మధ్య వేద మంత్రాలు నడుమ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సంప్రదాయబద్ధంగా ఇష్టికఫాల్ స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం తరువాత భారత ప్రధాన న్యాయమూర్తి ని అర్చకులు శేష వస్త్రం కప్పిన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం టీటీడీ ఈవో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి తీర్థప్రసాదాలు, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఇన్‌చార్జి సీవీఎస్‌వో హర్షవర్ధన్ రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అమెరికాలో అగ్నిప్రమాదం..

## క్షేమంగా బయటపడ్డ పది మంది విద్యార్థులు.. అంతా తెలుగువారే



అమరావతి , 06ఏప్రిల్ (క్రాంతి న్యూస్): అమెరికాలోని బర్మింగ్‌హామ్‌లో జరిగిన అగ్నిప్రమాదం నుంచి పది మంది తెలుగు విద్యార్థులు క్షేమంగా బయటపడ్డారు. శనివారం సాయంత్రం 6.20 గంటల సమయంలో బర్మింగ్‌హామ్‌లోని కెల్లామ్ స్ట్రీట్‌లో ఉన్న రెండు అపార్టుమెంటుల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్రమంగా అవి బిల్డింగ్ మొత్తానికి వ్యాపించడంతో భారీగా అగ్నికీలలు ఎగసిపడ్డాయి. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. అపార్టుమెంట్లలో ఉన్న పది మంది విద్యార్థులను రక్షించారు. వారిలో ఇద్దరు తీవ్రంగా గాయపడటంతో దవాఖానకు తరలించారని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి.

బాధితులంతా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులని పేర్కొన్నాయి. వారు అలబామా విశ్వవిద్యాలయంలో చదువుకుంటున్నారని తెలిపాయి. అపార్టుమెంట్లు పూర్తిగా దగ్ధమయ్యాయని వెల్లడించాయి. శనివారం సాయంత్రం 6.20 గంటలకు బిల్డింగ్‌లో మంటలు వ్యాపించాయని బాధితుల్లో ఒకరు ఇన్‌స్టా పోస్టు ద్వారా వెల్లడించారు. మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ, వేగంగా అపార్టుమెంట్ మొత్తం వ్యాపించాయని తెలిపారు. అందరం వెనుక డోర్ నుంచి బయటకు వచ్చేశామని, కానీ ఒకరు మాత్రం పొగలు దట్టంగా అలముకోవడంతో అందులో చిక్కుకుపోయాడని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇద్దరు ఐసీయూలో చికిత్స పొందుతున్నారని, వారి పరిస్థితి నిలకడగానే ఉన్నదని అందులో తెలిపారు. అగ్నిప్రమాదం నుంచి తాము బయటపడటం చాలా గొప్పవిషయమని చెప్పారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం


**ప్రభుత్వం తరఫున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు**

భద్రాద్రి కొత్తగూడెం,06 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలం లో శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం కనుల పండువగా సాగింది. అభిజిత్ లగ్నంలో శ్రీరామచంద్రమూర్తి సీతమ్మవారి మెడలో మాంగ ధారణ చేశారు. మిథిలా మైదానంలో ఈ కళ్యాణ క్రతువును ఆలయ పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.



రా ష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రేడ్డి సతి సమేతంగా భధ్రాచల సీతరామ చంద్రస్వామిని 11:35 నిమిషాలకు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ఆలయ మర్యాదులతో, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.

రామ నామ స్మరణలతో మారుమోగిన భద్రాద్రి..



జగదానంద కారకుడు, జగదభిరాముడు, భక్తకోటి తీరొక్క పేరుతో పిలుచుకునే భద్రాద్రి రాములోరి కళ్యాణ వేడుక ఆదివారం భద్రాచలం లో కనుల పండువగా సాగింది. అభిజిత్ లగ్నంలో రాముడు, జగన్మాత సీతమ్మ మెడలో మాంగళ్యధారణ చేశారు. ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. దేవదేవుడి కళ్యాణవైభోగాన్ని కనులారా వీక్షించిన భక్తజనం పులకించారు.

లోక కళ్యాణంగా భావించే శ్రీ సీతారాముల కళ్యాణం భద్రాచలంలో అంగరంగ వైభవంగా సాగింది. తెల్లవారుజామున 2 గంటలకు ఆలయాన్ని తెరిచి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం తిరువారాధన, ఉదయం 4 నుంచి 5 గంటల వరకు మూలవర్లకు అభిషేకం నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ధ్రువమూర్తుల కళ్యాణం నిర్వహించారు. ఈ క్రతువు ముగిసిన తర్వాత కళ్యాణ మూర్తులకు అలంకరణ చేసి మిథిలా మండపానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు.

మిథిలా మైదానంలో కిక్కిరిసిన భక్తజన సందోహం మధ్య ఉదయం 10:30 గంటలకు వేదమంత్రోచ్ఛారణల నడుమ కల్యాణ ఘట్టం ప్రారంభమైంది. మొదట మేళతాళాలు, భక్తుల జయజయద్వానాల మధ్య కళ్యాణమూర్తులను ఊరేగింపుగా కళ్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం స్వామివారికి ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.

కళ్యాణ క్రతువులో తిరుకల్యాణానికి సంకల్పం పలికి సర్వవిజ్ఞాన శాంతికి విశ్వక్సేన ఆరాధన నిర్వహించారు. ఆ తర్వాత కల్యాణానికి ఉపయోగించే సామాగ్రికి సంప్రోక్షణ తర్వాత రక్షా బంధనం నిర్వహించి యోక్త్రధారణ చేశారు. 12 దర్భలతో ప్రత్యేకంగా అల్లిన తాడును సీతమ్మవారి నడుముకు అలంకరించారు. యోక్త్రధారణ చేయడం ద్వారా గర్భస్త దోషాలు తొలుగుతాయని చెబుతారు. సీతారాములకు రక్షాబంధనం కట్టి స్వామి గృహస్త ధర్మం కోసం యజ్ఞోప వితరణ చేసి, కన్యావరుణ నిర్వహించి తాంబూలాది సత్కారాలు అందించారు. శ్రీరాముడికి సీతమ్మ తగిన వధువని పెద్దలు నిర్ణయించి ఇరువంశాల గోత్రాలు పఠించారు. స్వామివారి పాదప్రక్షాళన చేసి మహాదానాలు సమర్పించారు. భక్త రామదాసు సమర్పించిన పచ్చల హారం సహా పలు అభరణాలను స్వామి, అమ్మవారికి అలంకరించారు.

కళ్యాణ వైభవాన్ని చాటిచెప్పేలా చూర్ణికను పఠించిన అనంతరం వేద మంత్రోచ్చరణాలు మారుమోగుతుండగా జిలకర్ర, బెల్లం మిశ్రమాన్ని సీతారాముల శిరస్సుపై ఉంచారు. జగత్ కల్యాణ శుభ సన్నివేశాన్ని కనులారా వీక్షించి భక్తులు తన్మయత్వం పొందారు. లోకమంతా వేయికళ్లతో ఎదురుచూసిన సీతమ్మవారి మెడలో శ్రీరామచంద్రుడు మాంగళ్యధారణ చేశారు. జగదభిరాముడు మూడుముళు వేసిన క్షణాన ముల్లోకాలు మురిశాయి. లక్షలాది సంఖ్యలో తరలివచ్చిన భక్తుల రామనామస్మరణ మధ్య ఆ జగదభిరాముడు జానకమ్మను మనువాడాడు. రాముడు దోసిట తలంబ్రాలు నీలపురాసులుగా జానకి దోసిట తలంబ్రాలు మనిమాణిక్యాలై సాక్ష్యాత్కరించిన వేళ మిథిలా మైదానం భక్తి పారవశ్యంలో ఓలలాడింది. శ్రీరామనవమి సందర్భంగా



కళ్యాణ కాంతులతో కళకళలాడిన పురుషోత్తముడికి సోమవారం పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం జరగనుంది.

మిథిలా స్టేడియానికి చేరుకున్న రాష్ట్ర



ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు, స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉప ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, దేవాదాయశాఖ. మంత్రి కొండా సురేఖ,

రాష్ట్ర రెవెన్యూ గృహ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ, జౌళి సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మధ్య ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నరహరి,

నల్గొండ, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, పోరిక బలరాం నాయక్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, భద్రాచలం, పినపాక, సత్తుపల్లి, వైరా, ఇల్లందు, కొత్తగూడెం శాసనసభ్యులు.

పాల్గొన్న దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్.

ముందుగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలు మేళతాళాలతో స్వాగతం పలికారు. స్వామి వారి కళ్యాణ వేడుకలకు తెలంగాణ హై కోర్ట్ జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద, ఎపి హై కోర్టు జడ్జి కృష్ణ మోహన్, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల జడ్జీలు రాజ గోపాల్, వసంత్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి వచ్చే భక్తులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఉదయం 5 గంటలకు సెక్టార్ కు చేరుకుని సెక్టార్ లో ఏర్పాట్లను పర్యవేక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వేడిమి దృష్ట్యా భక్తులు ఇబ్బందులు. పడకుండా మిథిలా స్టేడియం చల్లదనంగా ఉండేవిధంగా మిస్ట్ ఫాగ్ ఏర్పాటు చేశారు. ఎస్పీ రోహిత్ రాజు నేతృతంలో పోలీస్ యంత్రాంగం పట్టిష్ట బందో బస్తు ఏర్పాట్లు చేసింది.

## దేశం ముందు మనం తర్వాత అనే భావనతో నడిచే మన ప్రయాణం ఇలానే కొనసాగాలి : బిజెపి మాజీ కౌన్సిలర్ సముద్రాల హంస కృష్ణ గౌడ్



కండ్లకోయ్య,06 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):కండ్ల కొయ్య లో బిజెపి మాజీ కౌన్సిలర్ సముద్రాల హంసా కృష్ణ గౌడ్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి జెండా ఆవిష్కరణ లో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతు సంస్కృతి సేవ,దేశభక్తి ప్రజాస్వామ్య మార్గంలో నిరంతరం ముందుకు సాగుతున్న భారతీయ జనతా పార్టీకి పని చేస్తున్న ప్రతి కార్యకర్తకు అభినందనలు.. దేశం ముందు మనం తర్వాత అనే భావంతో నడిచే మన ప్రయాణం ఇలానే కొనసాగాలని కోరుకన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సముద్రాల కృష్ణ గౌడ్ వై అర్జున్ బాబు బి మల్లేష్ టి వెంకటేష్ వై కే మల్లేష్ ఎస్ శ్రీనివాస్ విక్రమ్ జైస్వాల్ రాకేష్ వై గిరి రవి ప్రబాల్ బాలకృష్ణమొదలైన వారు పాల్గొనడం జరిగినది

## రేషన్ లబ్ది దారుడి ఇంట్లో భోజనం చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం ,06 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):బూర్గంపాడు మండలం సారపాక లోని తాళ్లగొమ్మూరు గ్రామంలో బూరం శ్రీనివాస్ రేషన్ షాపులో నుండి తీసుకువచ్చిన సన్న బియ్యంతో తయారు చేసిన వంటకాలతో భోజనం చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరాం నాయక్, వ్యవసాయ, మార్కెటింగ్ చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులు మంత్రి ఒంటిగంట 25 నిమిషములకు చేరుకొని ప్రజలకు అభివాదం చేసి సన్న బియ్యంతో వంటకాలను చవిచూశారు.



## బీటీ రుణదేవ్ గారి ఆశయాలను కొనసాగిద్దాం

**కుమ్మరి కుంట్ల నాగన్న:- సిఐటియు పట్టణ కార్యదర్శి...**



మహబూబాబాద్ టౌన్,06 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బీటీ రణదేవ్ గారి 35 వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. వర్ధంతి సభకు ముఖ్య అతిధిగా కుమ్మరి కుంట్ల నాగన్న పాల్గొని మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం కార్మికులనందరిని ఒక తాటి వేదిక తేవడం కోసం ఏర్పడ్డ సిఐటియు కార్మిక సంఘా ఏర్పార్టులో ప్రధానుడు సంఘం జాతీయ అధ్యక్షుడు బి టీ రణదేవ్ గారు మొదటగా సమాజంలో దోపిడీ వివక్షలకు వ్యతిరేకంగా బొంబాయి టెక్స్టైల్స్ కార్మికుల సమ్మె, ఇండియన్ తిరుగుబాటు సమ్మె, రైల్వే కార్మికుల పోరాటం, తెలంగాణ సాయుధ పోరాటానికి మద్దతు పోరాటాలలో ముఖ్య పాత్ర పోషించి పెట్టుబడి దారి వ్యవస్థ దోపిడీ వ్యవస్థనుండి నుండి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి పెట్టుబడుదారి సమాజానికి వ్యతిరేకంగా కార్మిక ప్రదేశాలలో కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకొని తమ హక్కులని సాధించుకోవడంలో కార్మికుల పక్షాన నిలబడిన కార్మిక నాయకుడు అని ఆయన కొనియాడారు... ఆయన స్థాపించిన సంఘ ఆశయాల కోసం కార్మికులందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన అన్నారు...ఈ కార్యక్రమంలో బోడ శంకర్ ఉపేందర్ శ్రీను లక్ష్మి ఉపేందర్ రాజు మంతు శ్రీను రమేషు శ్రీకాంత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

KR TV క్రాంతి
సోమవారం 07 ఏప్రిల్ 2025

# ఆరోగ్య క్రాంతి



epaper.krtvnews.com

## చెరుకు రసాన్ని తరచూ తాగితే ఇన్ని లాభాలు ఉన్నాయా..

హెల్త్ న్యూస్ ,06 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):వేసవి కాలంలో సహజంగానే చాలా మంది చల్లని మార్గాలను ఆశ్రయిస్తుంటారు. వేసవి తాపం నుంచి



తట్టుకునేందుకు కొబ్బరి బొండాలు, శీతల పానీయాలు, చల్లని నీళ్లతోపాటు చెరుకు రసం కూడా ఎక్కువగానే తాగుతారు. చెరుకు రసాన్ని ఈ సీజన్‌లో సేవిస్తే ఎంతో రుచిగా ఉంటుంది. మండే ఎండల నుంచి ఉపశమనాన్ని అందించడంలో చెరుకు రసం ఎంతో మేలు చేస్తుంది. దీంట్లో శరీరానికి చలువ చేసే గుణాలు ఉంటాయి. అందువల్ల చెరుకు రసాన్ని సేవిస్తే శరీరం చల్లగా మారుతుంది. వేడి తగ్గిపోతుంది. వేసవి తాపం తగ్గుతుంది. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. 250 ఎంఎల్ చెరుకు రసాన్ని సేవిస్తే మనకు సుమారుగా 160 క్యాలరీల శక్తి లభిస్తుంది. అలాగే ఫైబర్, క్యాల్షియం, పొటాషియం, మెగ్నిషియం, ఐరన్, విటమిన్ సి, విటమిన్ బి6, విటమిన్ ఇ ఇందులో సమృద్ధిగా ఉంటాయి.

శక్తికి, ఉత్సాహానికి..

వేసవి కాలంలో సహజంగానే మనకు నీరసం అధికంగా వస్తుంది. చిన్న పనిచేసినా చాలు త్వరగా అలసిపోతుంటారు. అలాగే ఉదయం లేవగానే నిస్సత్తువగా కూడా ఉంటుంది. ఏ పని చేయాలనిపించదు. బద్దకంగా ఉంటుంది. ఈ లక్షణాల నుంచి బయట పడాలంటే అందుకు చెరుకు రసం ఎంతో మేలు చేస్తుంది. ఈ రసాన్ని సేవిస్తే శరీరానికి తక్షణమే శక్తి లభిస్తుంది. దీంతో ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. ఎంత పని చేసినా అలసట రాదు. చెరుకు రసంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. చెరుకు రసం తాగితే మలబద్దకం తగ్గుతుంది. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. శరీరంలో పీహెచ్ స్థాయిలు సక్రమంగా నిర్వహించబడతాయి. దీంతో రోగాలు రాకుండా ఉంటాయి.

కొలెస్ట్రాల్ తగ్గేందుకు..

అధ్యయనాలు చెబుతున్న ప్రకారం చెరుకు రసాన్ని తరచూ సేవిస్తుంటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. బరువు తగ్గాలనుకునే వారికి చెరుకు రసం ఎంతో మేలు చేస్తుంది. దీన్ని తాగితే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువును తగ్గించేందుకు సహాయం చేస్తుంది. కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచడంలోనూ చెరుకు రసం అద్భుతంగా పనిచేస్తుంది. చెరుకు రసాన్ని సేవిస్తుంటే కిడ్నీల్లో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లు సులభంగా బయటకు పోతాయి. కిడ్నీలు క్లీన్ అవుతాయి. మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. మూత్రంలో మంట తగ్గిపోతుంది. మూత్రం సాఫీగా జారీ అవుతుంది.

చర్మ సంరక్షణకు..

చెరుకు రసంలో ఫ్లేవనాయిడ్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అలాగే ఈ రసంలో ఫినోలిక్ సమ్మేళనాలు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలు వయస్సు మీద పడడం ఆలస్యం అవుతుంది. దీని వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ముఖంపై ఉండే ముడతలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. చర్మం సహజసిద్ధమైన నిగారింపును పొందుతుంది. గర్భంతో ఉన్న మహిళలు చెరుకు రసం సేవిస్తే ఎంతో మేలు జరుగుతుంది. చెరుకు రసంలో ఫోలిక్ యాసిడ్ అధికంగా ఉంటుంది. ఇది గర్భంలోని పిండం ఎదుగుదలకు సహాయం చేస్తుంది. శిశువుకు పుట్టుక లోపాలు రాకుండా చూస్తుంది. ఇలా చెరుకు రసాన్ని తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే డయాబెటిస్ ఉన్నవారు దీనికి దూరంగా ఉండాలి.

## దాల్చిన చెక్కతో ఇంటి చిట్కాలు.. ఏయే అనారోగ్యాలకు దీన్ని ఎలా వాడాలంటే..?

హెల్త్ న్యూస్ ,06 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): దాల్చిన. చెక్కను మనం సాధారణంగా మసాలా వంటల్లో వేస్తుంటాం. ఇది లేకుండా మసాలా వంటకాలు పూర్తి కావు. శాకాహారం లేదా



మాంసాహారం ఏది వండినా మసాలా అంటే మనకు ముందుగా దాల్చిన చెక్క గుర్తుకు వస్తుంది. అయితే ఆయుర్వేద ప్రకారం దాల్చిన చెక్కలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. పలు అనారోగ్య సమస్యలను తగ్గించేందుకు గాను దాల్చిన చెక్కను భిన్న రకాలుగా తీసుకోవాల్సి ఉంటుంది. దాల్చిన చెక్కను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. దీంతో మంచి ఫలితాలు ఉంటాయి. వాత సంబంధిత వ్యాధుల్లో దాల్చిన చెక్క అద్భుతంగా పనిచేస్తుంది. దాల్చిన చెక్కను తీసుకుంటే వాతం తగ్గిపోతుంది. శరీరంలో అధికంగా ఉండే నీటిని తొలగించడంలోనూ దాల్చిన చెక్క బాగానే పనిచేస్తుంది. మైగ్రేన్ ఉన్నవారు దాల్చిన చెక్క నీళ్లను తాగుతుంటే ఉపశమనం లభిస్తుంది.

మహిళల సమస్యలకు..

స్వర పేటిక వాపు, గొంతు బొంగురు పోవడం వంటి సమస్యలు ఉన్నవారు దాల్చిన చెక్కను బుగ్గన పెట్టుకుని నమిలి రసాన్ని మింగుతుంటే మంచి ఫలితం కనిపిస్తుంది. మహిళల్లో రుతు సమయంలో వచ్చే సమస్యలను తగ్గించడంలోనూ దాల్చిన చెక్క ప్రయోజనకారిగా ఉంటుంది. అధిక రక్త స్రావం అవకుండా నివారిస్తుంది. దాల్చిన చెక్కను తరచూ తింటే మహిళల్లో ఉండే గర్భ దోషాలు పోతాయి. గ్యాస్ సమస్య ఉన్నవారికి దాల్చిన చెక్క మంచి ఫలితాన్ని ఇస్తుంది. జిగట విరేచనాలను సైతం తగ్గిస్తుంది. దాల్చినచెక్కను కాస్త ఉడకబెట్టి అందులో నెయ్యి, పటిక బెల్లం కలిపి తీసుకోవాలి. దీంతో విరేచనాలు తగ్గుతాయి. దాల్చిన చెక్కలో ఉండే క్యాల్షియం, పీచు పదార్థం గుండెను సంరక్షిస్తాయి. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి.

ఇన్‌ఫెక్షన్లు తగ్గేందుకు..

దాల్చిన చెక్కలో యాంటీ ఫంగల్ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్‌తో పోరాడుతాయి. ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. రక్తహీనతతో బాధపడేవారు దాల్చిన చెక్కను పొడిగా చేసి రోజూ తింటే మంచి ఫలితం ఉంటుంది. దాల్చిన చెక్క చర్మానికి మేలు చేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త దాల్చిన చెక్క పొడి, తేనె వేసి కలిపి రోజూ ఒకసారి సేవిస్తుంటే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. దాల్చిన చెక్క పొడిని గంధం, రోజ్ వాటర్‌తో కలిపి ఫేస్ ప్యాక్‌లా చేయాలి. దీన్ని ముఖానికి రాసి 15 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. తరచూ ఇలా చేస్తుంటే ముఖం కాంతివంతంగా మారి మొటిమలు, మచ్చలు పోతాయి. దాల్చిన చెక్క పొడిని తేనెతో కలిపి రాత్రి పూట తింటున్నా కూడా చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.

శ్వాసకోశ సమస్యలకు..

దాల్చిన చెక్క పొడిలో కాస్త నిమ్మరసం కలిపి పేస్ట్‌లా చేసి రాస్తుంటే మొటిమలు, బ్లాక్ హెడ్స్ పోతాయి. రక్తహీనత తగ్గేందుకు దాల్చిన చెక్క పొడిలో దానిమ్మరసం, తేనె కలిపి తీసుకోవాలి. దాల్చిన చెక్క పొడి, శొంఠి పొడి, జీలకర్ర పొడిని సమాన భాగాల్లో తీసుకుని అర టీస్పూన్ తేనెతో కలిపి రోజుకు 2 పూటలా తింటే జీర్ణ శక్తి పెరుగుతుంది. విరేచనాలు తగ్గుతాయి. దాల్చిన చెక్క, మిరియాలు, యాలకులు, నల్ల జీలకర్రను సమానంగా తీసుకుని పొడి చేసి వాసన పీలుస్తుంటే కఫం కరిగిపోతుంది. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. శ్వాస నాళాల్లో ఉండే అడ్డంకులు పోయి గాలి బాగా ఆడుతుంది. దాల్చిన చెక్క, మిరియాలను కలిపి కషాయంలా చేసి తాగుతుంటే జలుబు త్వరగా తగ్గుతుంది. రాత్రి పూట ఒక కప్పు గోరు వెచ్చని నీటిలో కాస్త దాల్చిన చెక్క పొడి, తేనె కలిపి తాగుతుంటే మైండ్ రిలాక్స్ అయి నిద్ర చక్కగా పడుతుంది. ఇలా దాల్చిన చెక్కతో అనేక లాభాలను పొందవచ్చు.

## వేసవిలోనూ టీ తాగుతున్నారా.. ఏమౌతుందో తెలుసా..?

హెల్త్ న్యూస్ ,06 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): చలికాలంలో ఉదయం వేడివేడి టీ తాగడం ఎంతో సుఖమయంగా అనిపిస్తుంది. కానీ అదే అలవాటు వేసవిలో కొనసాగిస్తే ఆరోగ్యానికి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. టీ లో ఉండే కొన్ని పదార్థాలు వేసవిలో శరీరానికి భిన్నంగా ప్రభావితం చేస్తాయి. ముఖ్యంగా కెఫీన్, టానిన్ వంటి రసాయనాలు వేసవి వేడిలో శరీరంపై తక్కువ కాదు.. భారీగా ప్రభావం చూపిస్తాయి. ఇప్పుడు ఆ ప్రభావాలేంటో ఒక్కొక్కటిగా తెలుసుకుందాం.వేసవిలో మన శరీరంలో నీరు చెమట రూపంలో విరివిగా బయటకు వెళ్లిపోతుంది. అలాంటప్పుడు మనం తీసుకునే ద్రవ పదార్థాలు శరీరానికి చల్లదనం కలిగించేలా ఉండాలి. కానీ టీ లో ఉండే కెఫీన్ మూత్ర విసర్జనను పెంచుతుంది. అంటే మన శరీరంలోని నీరు ఇంకా ఎక్కువగా బయటకు పోతుంది. దీని వల్ల త్వరగా నీరు తగ్గి డీహైడ్రేషన్ సమస్య వస్తుంది.వేసవిలో ఎక్కువ వేడి కారణంగా జీర్ణవ్యవస్థ మందగిస్తుంటుంది. అయితే టీ లో ఉండే టానిన్ అనే పదార్థం కడుపులో యాసిడ్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇది ఎసిడిటీ, కడుపు మంట, ఉబ్బసం వంటి సమస్యలకు కారణమవుతుంది.కెఫీన్ నర్వస్ సిస్టమ్‌ను ఉత్తేజితంగా ఉంచుతుంది. వేసవిలో హీటు వల్లే మనకు నిద్ర సరిగ్గా పట్టదు. ఈ పరిస్థితిలో టీ తాగితే నిద్ర మరింత భంగం కలుగుతుంది. దీన్ని కారణంగా అలసట, మానసిక ఒత్తిడి పెరిగే అవకాశం ఉంటుంది.టీ లోని కెఫీన్ శరీరంలోని తేమను తగ్గిస్తుంది. వేసవిలో సూర్యరశ్మి వల్లే చర్మం పొడి అవుతుంది. టీ తాగడం దీనిపై మరింత ప్రభావం చూపిస్తుంది. దీని ఫలితంగా చర్మం పొడిబారి పగలడం, దురద వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.వేసవిలో గర్భిణీలు, వృద్ధులు ఈ సమస్యను



వేడి కారణంగా గుండె వేగం సహజంగానే కొంచెం పెరుగుతుంది. కానీ టీ లోని కెఫీన్ గుండె స్పందనను ఇంకా ఎక్కువ చేస్తుంది. ఇది కొన్ని సందర్భాల్లో గుండె సమస్యలకు దారి తీసే ప్రమాదం కూడా కలదు.టీ లో ఉండే ఆక్సలేట్స్ అనే పదార్థాలు వేసవిలో డీహైడ్రేషన్ ఉన్నప్పుడు కిడ్నీలో రాళ్లు ఏర్పడేలా చేస్తాయి. నీరు తక్కువగా తాగడం, పైగా టీ తాగడం కలిస్తే ఈ సమస్య తీవ్రంగా అవుతుంది.వేసవిలో నీరు తక్కువగా తాగడం వల్లే మలబద్ధకం రావచ్చు. టీ లో ఉండే టానిన్ దీనిని మరింత పెంచుతుంది. ఎక్కువగా ఎదుర్కొంటారు.కెఫీన్ మనస్సును ఉల్లాసంగా చేసేలా కనిపించినా వేసవిలో ఇది ఆందోళనను మరింతగా పెంచుతుంది. వేసవి వేడి వాతావరణం వల్లే మనస్సు అసహనంగా ఉంటుంది. టీ తాగడం వల్ల ఆ అసహనం మరింతగా పెరిగే అవకాశం ఉంది.వేసవిలో ఆరోగ్యంగా ఉండాలంటే టీ లాంటి వేడి పానీయాలను పరిమితంగా తీసుకోవడం మంచిది. టీని ఎక్కువగా విరామం లేకుండా తాగడం వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. దాంతో పాటు రోజుకు కనీసం 3 నుంచి 4 లీటర్ల నీరు తాగడం, మజ్జిగ, కొబ్బరి నీరు, లెమన్ జ్యూస్ లాంటి పానీయాలను తీసుకోవడం వల్ల శరీరం చల్లగా, ఆరోగ్యంగా ఉంటుంది.



KR TV క్రాంతి
సోమవారం 07 ఏప్రిల్ 2025

# క్రీడలు

epaper.krtvnews.com



# తీరు మారని ఎస్ఆర్‌హెచ్.. వరుసగా నాలుగో ఓటమి

స్పోర్ట్స్ న్యూస్ ,06 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): ఐపీఎల్-2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓటముల పరంపర కొనసాగుతోంది. ఈ మెగా టోర్నీలో భాగంగా ఉప్పల్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో ఎస్ఆర్‌హెచ్ ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ మ్యాచ్‌లో బౌలింగ్, బ్యాటింగ్ రెండింటిలోనూ సన్‌రైజర్స్ విఫలమైంది.



తొలుత బ్యాటింగ్ చేసిన ఎస్ఆర్‌హెచ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 152 పరుగులు చేసింది. గుజరాత్ బౌలర్ల దాటికి ఎస్ఆర్‌హెచ్ బ్యాటర్లు విల్లవిల్లాడారు. మహ్మద్ సిరాజ్ ఆదిలోనే హెడ్, అభిషేక్‌ను ఔట్ చేసి సన్‌రైజర్స్‌ను దెబ్బతీశాడు. సిరాజ్ తన నాలుగు ఓవర్ల కోటాలో కేవలం 17 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు.

అతడితో పాటు ప్రసిద్ధ్ కృష్ణ, సాయికిషోర్ తలా రెండు వికెట్లు సాధించారు. ఎస్ఆర్‌హెచ్ బ్యాటర్లలో నితీష్ కుమార్ రెడ్డి(31) టాప్ స్కోరర్‌గా నిలవగా.. క్లాసెన్(27),కమ్మిన్స్(22) రాణించారు.

గిల్ కెప్టెన్ ఇన్నింగ్స్..

అనంతరం 153 పరుగుల లక్ష్యాన్ని గుజరాత్ కేవలం మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి 16.4 ఓవర్లలో ఊదిపడేసింది. గుజరాత్ కెప్టెన్ శుభమన్ గిల్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఆఖరి వరకు ఆజేయంగా నిలిచి మ్యాచ్‌ను ఫినిష్ చేశాడు. గిల్ (43 బంతుల్లో 9 ఫోర్లతో 61 నాటౌట్) టాప్ స్కోరర్‌గా నిలవగా.. వాషింగ్టన్ సుందర్(49), రూథర్ ఫర్డ్(35 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఎస్ఆర్‌హెచ్ బౌలర్లలో షమీ రెండ వికెట్లు పడగొట్టగా.. కమ్మిన్స్ ఓ వికెట్ సాధించారు. ఈ ఓటమితో ఎస్ఆర్‌హెచ్ పాయింట్ల పట్టికలో ఆఖరి స్థానానికి పడిపోయింది.

# వెర్‌స్టాపెన్‌కు పోల్ పొజిషన్



స్పోర్ట్స్ న్యూస్ ,06 ఏప్రిల్(క్రాంతిన్యూస్ ): ఫార్ములావన్ సీజన్ మూడో రేసు జపాన్ గ్రాండ్ ప్రిలో రెడ్‌బుల్ డ్రైవర్ మ్యాక్స్ వెర్‌స్టాపెన్ (నెదర్లాండ్స్) పోల్ పొజిషన్ సాధించాడు. శనివారం జరిగిన క్వాలిఫయింగ్ రౌండ్‌లో అందరికంటే వేగంగా, అందరికంటే ముందుగా 1 నిమిషం 26.983 సెకన్లలో ల్యాప్‌ను పూర్తిచేశాడు. చివరి ల్యాప్‌లో అతడు ఈ టైమింగ్ నమోదు చేశాడు. కాగా... వెర్‌స్టాపెన్ కెరీర్‌లో ఇది 41వ పోల్ పొజిషన్. మెక్‌లారెన్ డ్రైవర్లు నోరిస్ (1 నిమిషం 26.995 సెకన్లు), పియాస్ట్రి (1 నిమిషం 27.027 సెకన్లు) వరుసగా ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు.

జపాన్ గ్రాండ్‌ప్రిలో నాలుగుసార్లు విజేతగా నిలిచిన వెర్‌స్టాపెన్ ఈ సీజన్‌లో ఆశించిన స్థాయిలో దూకుడు కనబర్చలేకపోయాడు. గత 16 రేసుల్లో అతడు కేవలం రెండింట్లో మాత్రమే విజయం సాధించాడు. ఈ నేపథ్యంలో తనకు అచ్చొచ్చిన ట్రాక్‌పై నేడు జరగనున్న ప్రధాన రేసును వెర్‌స్టాపెన్ పోల్ పొజిషన్ నుంచి ప్రారంభించనున్నాడు.

ఆదివారం ఇక్కడ వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించగా... తడిసిన ట్రాక్‌పై మెరుగైన రికార్డు ఉన్న వెర్‌స్టాపెన్ ఎలాంటి ప్రదర్శన చేస్తాడో చూడాలి. వెర్‌స్టాపెన్ కెరీర్‌లో ఇప్పటి వరకు 63 ఎఫ్1 రేసులు నెగ్గాడు. ఈ జాబితాలో లూయిస్ హామిల్టన్ (105), షూమాకర్ (91) మాత్రమే అతడికంటే ముందున్నారు.

ఈ ఏడాది డ్రైవర్స్ చాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో ప్రస్తుతానికి మెక్‌లారెన్ డ్రైవర్ నోరిస్ (44 పాయింట్లు) అగ్ర స్థానంలో ఉండగా... 36 పాయింట్లతో వెర్‌స్టాపెన్ రెండో స్థానంలో ఉన్నాడు. రసెల్ (మెర్సిడెస్‌బీ 35 పాయింట్లు), పియాస్ట్రి (మెక్‌లారెన్‌బీ 34 పాయింట్లు) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

# గ్రాండ్‌స్లామ్ విజేతలకు నగదు బహుమతి పెంచాలి




స్పోర్ట్స్ న్యూస్ ,06 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): ప్రతిష్టాత్మక గ్రాండ్‌స్లామ్ టోర్నీల విజేతలకు నగదు బహుమతిని పెంచాలని కోరుతూ స్టార్ ఆటగాళ్లు... నాలుగు గ్రాండ్‌స్లామ్ టోర్నీల నిర్వాహకులకు లేఖ రాశారు. ఆస్ట్రేలియా ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్, వింబుల్డన్, యూఎస్ ఓపెన్ నిర్వాహకులతో వ్యక్తిగతంగా సమావేశమై ఈ అంశంపై మాట్లాడేందుకు సిద్ధమని ఆ లేఖలో పేర్కొన్నారు. 24 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ సాధించిన సెర్బియా దిగ్గజం నొవాక్ జొకోవిచ్‌తో పాటు పురుషుల, మహిళల విభాగాల్లో అగ్రశ్రేణి ప్లేయర్లు ఈ లేఖపై సంతకాలు చేశారు.

మార్చి 21వ తేదీతో ఉన్న ఈ లేఖపై పురుషుల ప్రపంచ నంబర్‌వన్ సినెర్ (ఇటలీ), జొకోవిచ్ (సెర్బియా), జ్వెరెవ్ (జర్మనీ), అల్‌కరాజ్ (స్పెయిన్), టేలర్ ఫ్రిట్జ్ (అమెరికా), రూడ్ (నార్వే), మెద్వెదెవ్ (రష్యా), రుబ్లెవ్ (రష్యా), సిట్సిపాస్ (గ్రీస్), అలెక్స్ డిమినార్ (ఆస్ట్రేలియా) సంతకాలు ఉన్నాయి. మార్చి తొలివారంలో విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో వీరు టాప్%-%10లో ఉన్నారు. ఇక మహిళల విభాగంలో టాప్%-%11 ప్లేయర్లలో పది మంది దీనిపై సంతకాలు చెశారు.

కజకిస్తాన్ ప్లేయర్ రిబాకినా మినహా తక్కినవాళ్లంతా ఇందులో ఉన్నారు. మహిళల ప్రపంచ నంబర్‌వన్ సబలెంకా (బెలారస్), కోకో గాఫ్ (అమెరికా), స్వియాటెక్ (పోలాండ్), జెస్సికా పెగూలా (అమెరికా), మాడిసన్ కీస్ (అమెరికా), జాస్మిన్ పావోలిని (ఇటలీ), ఎమ్మా నవారో (అమెరికా), జెంగ్ క్విన్‌వెన్ (చైనా), పౌలా బదోసా (స్పెయిన్), మిరా ఆంద్రెయెవా (రష్యా) దీనిపై సంతకాలు చేశారు.

గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్ల ద్వారా నిధులు సమకూర్చి ఆటగాళ్ల సంక్షేమ కార్యక్రమాల కోసం ఆర్థిక సహాయం చేయాలని ఆటగాళ్లు కోరుతున్నారు. గ్రాండ్‌స్లామ్ విజయవంతం కావడంలో ఆటగాళ్లదే ప్రధాన పాత్ర కాబట్టి అందుకు తగ్గట్లు నగదు బహుమతి శాతాన్ని పెంచాలని... తద్వారా టోర్నీ విలువ మరింత పెరుగుతుందని ప్లేయర్లు అంటున్నారు.

ప్లేయర్ల ఆరోగ్యం, సంక్షేమానికి పెద్ద పీట వేయాలని... ఇందులో అత్యధిక వాటా ఆటగాళ్లకే దక్కాలని లేఖలో పేర్కొన్నట్లు ఫ్రెంచ్ పత్రిక వెల్లడించింది.

జొకోవిచ్ ఆధ్వర్యంలో స్థాపించిన ఆటగాళ్ల సంఘం... పురుషుల, మహిళల ప్రొఫెషనల్ టూర్‌లు, అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య, క్రీడా సమగ్రత సంస్థపై న్యూయార్క్‌లోని ఫెడరల్ కోర్టులో ఇటీవల ఒక దావా వేసింది.

గ్రాండ్‌స్లామ్ ఆదాయంలో అతి తక్కువ మాత్రమే ఆటగాళ్లకు ఇస్తున్నారని... అందులో ప్లేయర్లకు మరింత వాటా దక్కాలని ఆ దావాలో పేర్కొంది.

యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ పురుషుల, మహిళల విజేతలకు కలిపి చెల్లించిన దానికంటే ఒక స్పెషాలిటీ కాక్‌టెయిల్ అమ్మకం ద్వారా ఎక్కువ ఆదాయాన్ని అర్జిస్తున్నారని వాజ్యంలో పేర్కొంది.

# ఆ నలుగురితో మళ్లీ కలిసి ఆడాలని ఉంది: ధోనీ




స్పోర్ట్స్ న్యూస్ ,06 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):టీమ్‌ఇండియా మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీ ఐపీఎల్- 2025లో ప్రస్తుతం చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తనకు ఎదురైన ఓ ప్రశ్నకు మిస్టర్ కూల్ ఆసక్తికర సమాధానం ఇచ్చాడు. గతంలో టీమ్‌ఇండియాలోని నలుగురు స్టార్ క్రికెటర్లతో మళ్లీ ఆడాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపాడు.

గతంలోని క్రికెటర్లలో ఎవరితో కలిసి మళ్లీ ఆడాలని కోరుకుంటున్నారు అని ఎదురైన ప్రశ్నకు మహీ సమాధానమిచ్చాడు. “మళ్లీ అవకాశం వస్తే గతంలో టీమిండియాలో అదరగొట్టిన వీరేంద్ర సెహ్వాగ్ , సచిన్ తెందూల్కర్ , సౌరభ్ గంగూలీ యువరాజ్ సింగ్‌లతో కలిసి ఆడాలని కోరుకుంటున్నా. వీరూ పా (వీరేంద్ర సెహ్వాగ్) ఇన్నింగ్స్ ఓపెనింగ్ చేస్తాడు. కొన్ని సందర్భాల్లో పరిస్థితి క్లిష్టంగా ఉంటుంది. అలాంటప్పుడు ఆడడం కష్టం. ఆ పరిస్థితుల్లో ఏ రీతిలో ఆడాలో నిర్ణయించుకోవడం అంత సులభం కాదు. ఆ సమయాల్లోనూ ఈ ఆటగాళ్లు ప్రదర్శన మనమంతా చూశాం. అప్పుడు వీరూ పా, దాదా (సౌరభ్ గంగూలీ) ఆడుతుంటే అందంగా అనిపిస్తుండేది” అని ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ధోనీ పంచుకున్నాడు.

2007 టీ20 వరల్డ్ కప్ సమయంలో ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌ను ధోనీ గుర్తు చేసుకున్నాడు. నాడు యువరాజ్ సింగ్ బాదిన సిక్సర్ల గురించి ప్రస్తావించాడు. అందరు ఆటగాళ్లూ తమ జీవితాల్లో మ్యాచ్ విన్నర్లేనంటూ వ్యాఖ్యానించాడు. కాగా.. ఐపీఎల్- 2025 (ఐపీఎల్ 2025) 18వ సీజన్‌లో మహీ సీఎస్కే తరఫున బ్యాటర్, వికెట్‌కీపర్‌గా వ్యవహరిస్తున్నాడు. అయితే.. ఇప్పటివరకు జరిగిన నాలుగు మ్యాచ్‌ల్లో చెన్నై సూపర్ కింగ్స్ కేవలం ఒక్క మ్యాచ్‌లోనే విజయం సాధించింది. ఈ నేపథ్యంలోనే తన రిటైర్మెంట్‌పై వస్తున్న ఊహాగానాలపై స్పందించిన మహీ.. ఆ వార్తలను ఖండించాడు. సీజన్ పూర్తయ్యేవరకూ ఐపీఎల్‌కు వీడ్కోలు పలికే ఆలోచన లేదని స్పష్టం చేశాడు

మన క్రాంతి KR TV
సోమవారం 07 ఏప్రిల్ 2025

# సినిమా న్యూస్

epaper.krtvnews.com

## ఆ స్టార్ హీరోయిన్ దెయ్యంలా నవ్వుతుందన్న నిర్మాత.. ఆగ్రహం వ్యక్తం చేస్తోన్న నెటిజన్లు

బాలీవుడ్‌లో పేరు పొందిన హీరోయిన్స్‌లో శ్రద్ధాకపూర్ ఒకరు. ఇటీవల ఆమె 'స్త్రీ 2'తో విజయాన్ని అందుకున్నారు. హారర్ కామెడీ నేపథ్యంలో రూపొందిన ఈ సినిమాలోకి ఆమెను కథానాయికగా ఎంపిక చేసుకోవడంపై చిత్ర దర్శకుడు అమర్ కౌశిక్ స్పందించారు. ఆమెను ఎంపిక చేసింది తాను కాదని తెలిపారు. ఆ నిర్ణయం పూర్తిగా నిర్మాత దినేశ్ విజయ్‌దే అని ఆయన అన్నారు. అంతేకాకుండా, ఆమెను దినేశ్ ఎందుకు ఎంపిక చేశారో కూడా బయటపెట్టారు.



"'స్త్రీ' చిత్రాన్ని తెరకెక్కించాలని నిర్ణయించుకున్నాక కథానాయికగా ఎవరిని తీసుకుంటే బాగుంటుందా? అని మేము ఎంతగానో ఆలోచించాం. అలాంటి సమయంలో శ్రద్ధా కపూర్ పేరును ప్రతిపాదించారు నిర్మాత దినేశ్ విజయ్. కాబట్టి ఆ క్రెడిట్ పూర్తిగా ఆయనకే దక్కుతుంది. ఆ పాత్ర కోసం ఆమెను ఎంచుకోవడానికి గల కారణాన్ని కూడా నాతో చెప్పారు. ఓసారి శ్రద్ధాకపూర్, దినేశ్ ఒకే ఫ్లైట్‌లో ప్రయాణించారు. చాలా సేపు సరదాగా మాట్లాడుకున్నారట. ఆమె అచ్చం దెయ్యంలా నవ్వుతుందని.. అందువల్ల ఈ పాత్రకు తను అయితే పూర్తి న్యాయం చేయగలదని ఆయన నాతో చెప్పారు" అని అమర్ కౌశిక్ వెల్లడించారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. నిర్మాత తీరును శ్రద్ధా కపూర్ అభిమానులు తప్పుపడుతున్నారు. ఆమెను హీరోయిన్‌గా పెట్టి మీరు డబ్బులు సంపాదించుకుని ఈ విధంగా మాట్లాడటం ఏమీ బాగోలేదని కామెంట్స్ చేస్తున్నారు.

2010లో విడుదలైన 'తీన్ పట్టి'తో కథానాయికగా ఎంట్రీ ఇచ్చారు శ్రద్ధా కపూర్. 'ఆషికీ 2' ఆమె కెరీర్‌ను మలుపు తిప్పింది. ఈ సినిమాలో ఆమె నటన సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంది. బాక్సాఫీస్ వద్ద ఇది భారీగా వసూళ్లు రాబట్టింది. 'ఏక్ విలన్', 'భాఘి', 'ఓకే జాను', 'స్త్రీ', 'స్త్రీ 2' వంటి చిత్రాలతో ఆమె ప్రేక్షకులను అలరించారు. 2019లో విడుదలైన 'సాహో'తో ఆమె తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు.

## వారియర్ గర్ల్‌ఫ్రెండ్



'ది గర్ల్ ఫ్రెండ్'గా సినీ ప్రియుల్ని అలరించేందుకు సిద్ధమవుతోంది నటి రష్మిక. ఆమె ప్రధాన పాత్రలో నటించిన ఈ నాయికా ప్రాధాన్య చిత్రాన్ని రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. అల్లు అరవింద్ సమర్పణలో ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మించారు. దీక్షిత్ శెట్టి హీరో. ఈ సినిమా త్వరలో థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం రష్మిక పుట్టినరోజు సందర్భంగా ఆమె కొత్త పోస్టర్‌తో పాటు "రేయి లోలోతుల సితార" అంటూ సాగే పాట టీజర్‌ను విడుదల చేశారు. ఆ కొత్త పోస్టర్‌లో రష్మిక కత్తి, గన్‌తో వారియర్ లుక్‌లో కనిపించిన తీరు ఆసక్తి రేకెత్తించింది. "బలమైన భావోద్వేగాలు నిండిన అందమైన ప్రేమకథతో రూపొందిన చిత్రమిది. నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం" అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్.

## అందమైన మెలోడీ ట్రాక్.. మారుతి టీం బ్యూటీ నుంచి కన్నమ్మ సాంగ్

మారుతి టీం, వానర సెల్యూలాయిడ్, జీ స్టూడియోస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న చిత్రం బ్యూటీ . అంకిత్ కొయ్య, నీలఖి పాత్ర లీడ్ రోల్స్‌లో నటిస్తోన్న ఈ చిత్రాన్ని గీత సుబ్రహ్మణ్యం, భలే ఉన్నాడే ఫేం జేఎస్ఎస్ వర్దన్ డైరెక్ట్ చేస్తున్నాడు. తాజాగా ఈ చిత్రం నుంచి ఫస్ట్ సింగిల్ కన్నమ్మ పాటను లాంచ్ చేశారు.



అందమైన మెలోడీ ట్రాక్ మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. సినిమాకు హైలెట్‌గా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. విజయ్ బల్గానిన్ కంపోజిషన్‌లో ఆదిత్య ఆర్‌కే, లక్ష్మి మేఘన పాడిన ఈ పాట మ్యాజిక్ వాయిస్‌తో సాగుతోంది. సినిమాను ప్రమోట్ చేసేందుకు ఈ ఒక్క పాట చాలు అన్నట్టుగా విజువల్స్ సాగుతున్నాయి. అంకిత్ కొయ్య, నీలఖి పాత్ర కాంబో వచ్చే లవ్, రొమాంటిక్ ట్రాక్ యూత్‌ను కనెక్ట్ అవడం గ్యారంటీ చెప్పకనే చెబుతోంది.



## జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కు మాతృవియోగం

ప్రముఖ బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ఇంట విషాదం చోటు చేసుకుంది. ఆమె తల్లి కిమ్ ఆదివారం ఉదయం కన్నుమూశారు. మార్చి 24న గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు కిమ్‌ను ముంబయిలోని లీలావతి ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడే చికిత్స పొందుతూ ఈ రోజు ఉదయం ఆమె తుది శ్వాస విడిచారని జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. కిమ్ మృతి పట్ల సినీ ప్రియులు సంతాపం తెలియజేస్తున్నారు.

## ఐ యామ్ బ్యాక్..! 'ఎక్స్'లో సింగర్ శ్రేయా ఘోషల్ పోస్ట్..!

ప్రముఖ సింగర్ శ్రేయా ఘోషల్ సోషల్ మీడియా 'ఎక్స్' అకౌంట్ ఎట్టకేలకు రికవరీ అయ్యింది. గత కొద్దిరోజుల కిందట శ్రేయా



ఘోషల్ ఎక్స్ అకౌంటర్ హ్యాకింగ్ బారినపడిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 13న తన ఎక్స్ అకౌంట్ హ్యాకింగ్‌కు గురైందని.. గుర్తు తెలియని వ్యక్తులు ఎక్స్ అకౌంట్‌లో అశ్లీల వీడియోలు, వీడియోలు పోస్ట్ చేస్తున్నారని.. తన అకౌంట్ నుంచి వచ్చే సందేశాలను నమ్మొద్దని అభిమానులను కోరింది. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్ నుంచి వీడియోను రిలీజ్ చేసింది.

తాజాగా ఎక్స్ వేదికగా వీడియోను పోస్ట్ చేసింది. ఎట్టకేలకు తన 'ఎక్స్' అకౌంట్ రికవరీ అయ్యిందని చెప్పింది. ఇందుకు తనకు ఓ వ్యక్తి సహకరించాడని చెప్పింది. ఇకపై ఎక్స్ ద్వారా అందరికీ అందుబాటులో ఉంటానని శ్రేయా తెలిపింది. శ్రీరామ నవమి సందర్భంగా సోషల్ మీడియా అకౌంట్ తిరిగి పొందడం సంతోషంగా ఉందని పేర్కొంది. తన ఖాతాలో ప్రమోట్ అవుతున్న యాడ్స్‌ని రిపోర్ట్ చేయాలని అభిమానులకు సూచించింది. ఇప్పటికీ కొన్ని బెట్టింగ్ యాడ్స్ స్పామ్ యాడ్స్ ప్రమోట్ అవుతాన్నాయని.. వాటిని తప్పనిసరిగా రిపోర్ట్ చేయాలని కోరింది.

## నిజమే.. మేము కొట్టుకున్నాం కానీ..: సిద్ధూ జొన్నలగడ్డ క్లారిటీ



సిద్ధూ జొన్నలగడ్డ హీరోగా బొమ్మరిల్లు భాస్కర్ రూపొందించిన చిత్రం 'జాక్' . వైష్ణవి చైతన్య కథానాయిక. ఈ సినిమాలో హీరోయిన్‌గా తొలుత పూజా హెగ్డే ను అనుకున్నట్లు వస్తోన్న వార్తలపై తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో సిద్ధూ జొన్నలగడ్డ స్పందించారు. ఆయా వార్తల్లో నిజం లేదని అన్నారు. ఈ కథకు పూజాహెగ్డేను తీసుకోవాలనే ఆలోచన ఏమాత్రం లేదని.. మొదటి నుంచి తాము అనుకున్నది వైష్ణవి చైతన్య పేరేనని చెప్పారు. మరో ఇంటర్వ్యూలో ఆయన దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్‌తో క్రియేటివ్ డిఫరెన్సెస్ (సృజనాత్మక విభేదాలు) తలెత్తాయనే ప్రచారంపై మాట్లాడారు. సినిమా విషయంలో అలాంటివి సహజం అన్నారు.

"క్రియేటివ్ డిఫరెన్సెస్ తలెత్తిన మాట వాస్తవమే. మేము సినిమా కోసమే కొట్టుకున్నాం. తీవ్రంగా చర్చించుకున్నాం. సినిమా అన్నాక ఇలాంటివి సహజం. అంతేకానీ, మేము ఏమాత్రం వ్యక్తిగత కారణాల వల్ల తిట్టుకోలేదు. సోషల్‌మీడియాలో పెట్టే ఒక చిన్న పోస్ట్ విషయంలోనే స్నేహితుల మధ్య అభిప్రాయ భేదాలు వస్తుంటాయి. అలాంటిది రెండున్నర గంటల సినిమా చేస్తున్నప్పుడు ఇలాంటివి ఉండటంలో తప్పు లేదు" అని సిద్ధూ జొన్నలగడ్డ చెప్పారు. అనంతరం ఆయన 'టిల్లు స్క్వేర్' గురించి మాట్లాడుతూ.. "నిజం చెప్పాలంటే, ఆ సమయానికి నాకు 'టిల్లు స్క్వేర్' చేయడం ఏమాత్రం ఇష్టం లేదు. ఎందుకంటే, 'డీజే టిల్లు' చేయడానికి నా వద్ద ఒక కథ ఉంది. ఆ ధైర్యంతోనే సినిమా చేశా. కానీ సీక్వెల్‌కు వచ్చేసరికి నా వద్ద కథ లేదు. కరోనా కారణంగా పార్ట్ 1కు రావాల్సిన గుర్తింపు ఒకింత తగ్గిందనే భావన మాత్రం మా టీమ్‌లో ఉండిపోయింది. కాబట్టి, మరోసారి ఇదే తరహా కథ చేసి ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకుందామని నిర్ణయించుకుని సుమారు రెండేళ్లపాటు శ్రమించి సీక్వెల్ చేశాం. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద డబ్బులు బాగానే కలెక్ట్ చేసింది.

డబ్బులు కోసమే సినిమాలు చేయాలనుకుంటే టిల్లు తర్వాత నాకు ఎన్నో అవకాశాలు వచ్చాయి. వాటికి అంగీకారం తెలిపితే నాకు పెద్ద మొత్తంలో డబ్బు అందేది. కానీ, నా ఫోకస్ మొత్తం ఇండస్ట్రీలో ఎక్కువ కాలం కొనసాగాలనే దానిపైనే ఉంది. అందుకే రెండేళ్లు శ్రమించి సినిమా చేశాం" అని వివరించారు. 'జాక్' తప్పకుండా ప్రేక్షకులకు నచ్చుతుందని చెప్పారు. వైష్ణవి పాత్ర చాలా అద్భుతంగా ఉంటుందని.. ఆమెకు సంబంధించిన సీన్స్‌ను కావాలనే రివీల్ చేయలేదని తెలిపారు.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com